ESTD : 1999
# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

## స్టేట్ విజన్
STATE VISION

ఆదివారం 11-10-2026 పేజీలు : 16

కురవి మండలం లింగ్య తండాలో దారుణం..

కుటుంబ కలహాలతో

## ఇద్దరు పిల్లలతో పాటు తల్లీ బావిలో దూకి ఆత్మహత్య..



మహబూబాబాద్ బ్యూరో అక్టోబర్ 10(విజన్ ఆంధ్ర ) :మహబూబాబాద్ జిల్లా కురవి మండలం లింగ్య తండా లో దారుణం కుటుంబ కలహాలతో ఇద్దరు పిల్లలతో పాటు తల్లీ బావిలో దూకి ఆత్మహత్య.. మృతులు బానోత్ అనూష (35) విశాల్ కృష్ణ (09)వర్షిణి (05) ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్న పోలీస్ లు..



## బంగారం కొనడానికి వెళ్లి.. కన్నబిడ్డను కోల్పోయిన తల్లిదండ్రులు!

→ చింతల్‌లో విషాదం.. రసాయనం మింగి రెండేళ్ల చిన్నారి మృతి
→ విష్ణు జువెలర్స్ ఎదుట కుటుంబ సభ్యుల ఆందోళన
→ దుకాణంలో ప్రమాదకర రసాయనాల భద్రతపై ప్రశ్నలు



కుత్బుల్లాపూర్, అక్టోబర్ 10 (విజన్ ఆంధ్ర): బంగారు ఆభరణాలు కొనుగోలు చేయాలనే ఆశతో తల్లిదండ్రులతో కలిసి దుకాణానికి వెళ్లిన రెండేళ్ల చిన్నారి మృత్యువాత పడిన ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. హైదరాబాద్‌లోని చింతల్‌లో ఉన్న విష్ణు జువెలర్స్‌లో బంగారం నాణ్యతను పరీక్షించేందుకు ఉపయోగించే రసాయనాన్ని చిన్నారి మింగినట్లు సమాచారం. అస్వస్థతకు గురైన పాపను ఆసుపత్రికి తరలించి చికిత్స అందించినప్పటికీ ప్రాణాలు దక్కలేదు. ఈ ఘటన శనివారం వెలుగులోకి వచ్చినట్లు వార్తా కథనాలు వెల్లడిస్తున్నాయి.

ఏం జరిగింది?
- గోపీకృష్ణ, జానకి దంపతులు తమ కుమార్తె మిషాతో కలిసి విష్ణు జువెలర్స్‌కు వెళ్లారు.
- ఆభరణాలను పరిశీలిస్తున్న సమయంలో చిన్నారి రసాయనాన్ని నోట్లో వేసుకుంది.
- తీవ్ర అస్వస్థతకు గురై ఆసుపత్రికి తరలించారు.
- చికిత్స పొందుతూ చిన్నారి మృతి చెందింది.

ఇలాంటి రసాయనాల భద్రతపై తక్షణం చర్యలు తీసుకోవాలి

చిన్నారి మృతి.. సమాజానికి మరో హెచ్చరిక!

7లో...

చెట్ల నర్సంపల్లి చౌరస్తాలో

## ఘోర రోడ్డు ప్రమాదం

**- లారీ ఢీకొని ఇద్దరు ద్విచక్ర వాహనదారులకు తీవ్ర గాయాలు**

**క్షతగాత్రులను గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు**

13లో...

ఎల్లుపేటలో

## కన్నతల్లిపై డీజిల్ పోసి నిప్పంటించిన కసాయి కొడుకు...!





**- తల్లి సజీవదహనం..!!**

సంగారెడ్డి డెస్క్, అక్టోబర్10 (విజన్ ఆంధ్ర) : కన్నతల్లిని కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన కుమారుడే కాలయముడిగా మారాడు. కన్నతల్లిపై డీజిల్ పోసి నిప్పంటించడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందిన విషాద ఘటన మెదక్ జిల్లా, టేక్మాల్ మండలం ఏల్లుపేట గ్రామంలోని ఎస్సీ కాలనీలో శనివారం చోటుచేసుకుంది. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. వివరాల్లోకి వెళితే టేక్మాల్ మండలం ఏల్లుపేట గ్రామానికి చెందిన కర్రే సాయమ్మపై ఆమె కుమారుడు కర్రే దుర్గేష్ డీజిల్ పోసి నిప్పంటించినట్లు సమాచారం. ఈఘటనలో సాయమ్మ అక్కడికక్కడే మృతి చెందింది. కన్నతల్లిపై సొంత కుమారుడే ఇంతటి దారుణానికి పాల్పడటంతో గ్రామంలో విషాదం నెలకొంది. విషయం తెలుసుకున్న అల్లాదుర్గ్ సిఐ రేణుకారెడ్డి, టేక్మాల్ ఎస్ఐ అరవింద్‌తో పాటు పోలీసు సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకున్నారు. సంఘటనకు సంబంధించిన వివరాలను పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నిందితున్ని పోలీసుల అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఈ దారుణానికి గల కారణాలు ఏమిటి? కుటుంబంలో ఏవైనా వివాదాలు ఉన్నాయా? అనే కోణాల్లో పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. పోలీసులు తదుపరి విచారణ చేపడుతున్నారు. కన్నతల్లిపై సొంత కుమారుడే ఇంతటి దారుణానికి పాల్పడిన ఘటన గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు పోలీసుల విచారణలో వెల్లడికావల్సి ఉంది.

## “మంత్రికి” ఆహ్వాన పత్రిక అందజేత

**- ఈనెల 16న క్షేత్రాన్ని దర్శించనున్న మంత్రి పొన్నం ప్రభాకర్**

గజ్వేల్ నియోజకవర్గం, 10 అక్టోబర్ 2026 (విజన్ ఆంధ్ర) : ప్రసిద్ధ వర్గల్ శ్రీ విద్యా సరస్వతి శరన్నవరాత్రులు ఈనెల 11వ తేదీన ప్రారంభం కానుండగా, శనివారం రాష్ట్ర మంత్రి పోన్నం ప్రభాకర్ కు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా ఆయనను అమ్మవారి శేష వస్త్రంతో సత్కరించారు. కాగా విశేష పర్వదినమైన మూల నక్షత్ర మహోత్సవం సందర్భంగా ఈనెల 16వ తేదీన ఆలయాన్ని దర్శించుకోనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.



## న్యాయ చిక్కులు తొలగించండి..

- **మున్సిపల్ కార్యాలయ నిర్మాణం చేపట్టండి!**
- **నిలిచిపోయిన నిజాంపేట్ మున్సిపల్ సర్కిల్ కార్యాలయ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే వివేకానంద్**
- **సర్వే నంబర్ 233/1లో నాలుగు ఎకరాల స్థలం కేటాయింపు**
- **రెవెన్యూ పరంగా సమస్యలు పరిష్కరించి పనులు ప్రారంభించాలని అధికారులకు ఆదేశం**



కుత్బుల్లాపూర్, అక్టోబర్ 10 (విజన్ ఆంధ్ర): న్యాయపరమైన చిక్కులను తొలగించి, నిలిచిపోయిన నిజాంపేట్ మున్సిపల్ సర్కిల్ నూతన కార్యాలయ భవన నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ శాసనసభాపక్ష విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అధికారులను ఆదేశించారు. బాచుపల్లి మండలం పరిధిలోని సర్వే నంబర్ 233/1లో గతంలో శంకుస్థాపన

4 పేజీలో...




# రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు సీఓఈ విద్యార్థుల ఎంపిక

బెల్లంపల్లి అక్టోబర్ 10 విజన్ ఆంధ్ర : తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీఓఈ)కు చెందిన ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయి అండర్-17 పాఠశాల క్రీడా సమాఖ్య ఫుట్‌బాల్ పోటీలకు . ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం చదువుతున్న డి. వినాయక్, పదో తరగతి విద్యార్థి కోట సాయి రోహిత్ ఎంపికయ్యారు

ఈ నెల 4న బెల్లంపల్లి తిలక్ స్టేడియంలో నిర్వహించిన జోనల్ స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు. ఈ నెల 12 నుంచి 14వ తేదీ వరకు హైదరాబాద్‌లోని సెయింట్ మార్ఫ్స్ టౌన్ హైస్కూల్‌లో రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించనున్నట్లు మంచిర్యాల జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి ఎండీ యాకూబ్ తెలిపారు.

విద్యార్థుల ఎంపిక పట్ల పాఠశాల ప్రిన్సిపాల్ ఆకిడి విజయసాగర్ అభినందనలు తెలియజేశారు. రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి ఎంపిక కావాలని ఆకాంక్షించారు. అధ్యాపకులు గోపి, మోహన్, గణపతి, వ్యాయామ ఉపాధ్యాయులు అల్లూరి వామన్, ముచ్చకుర్తి రాజశేఖర్‌తో పాటు పాఠశాల సిబ్బంది విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# మెగా రక్తదాన శిబిరం..

## - మోదీ క్యాంటీన్ ద్వారా అల్పాహారం పంపిణీ

బెల్లంపల్లి, అక్టోబర్ 10 (విజన్ ఆంధ్ర): ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజా సేవా ప్రస్థానాన్ని పురస్కరించుకుని సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా శనివారం బెల్లంపల్లి పట్టణంలోని తాపీ భవన్‌లో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్, జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు శ్రీదేవి తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా బీజేపీ మహిళా మోర్చా పాలసీ రీసెర్చ్ కో-కన్వీనర్, మంచిర్యాల--నిర్మల్ జిల్లాల ఇన్‌చార్జి, న్యాయవాది నల్లుల సంగీత మోదీ క్యాంటీన్ ద్వారా రక్తదాన శిబిరానికి హాజరైన వారికి అల్పాహారం పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా నల్లుల సంగీత మాట్లాడుతూ, రక్తదానం ప్రాణదానంతో సమానమని, అత్యవసర సమయాల్లో రక్తం అవసరమైన వారికి సహాయం చేయడానికి స్వచ్ఛంద రక్తదానం ఎంతో కీలకమని పేర్కొన్నారు. రక్తదానంపై ప్రజల్లో అవగాహన పెంపొందించి, మరింత మంది స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఆమె పిలుపునిచ్చారు.

# ఎల్లాయగూడ గ్రామ కాంగ్రెస్ కమిటీ ఎన్నిక..

కుకునూరుపల్లి, అక్టోబర్ 10,విజన్ ఆంధ్ర : మండల పరిధిలోని ఎల్లాయగూడ కాంగ్రెస్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు కందూరి ఐలయ్య మాట్లాడుతూ..డీసీసీ అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి ఆదేశాల మేరకు నూతన కమిటీని ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అందిస్తున్న ప్రతి సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులుగా సున్నం బిక్షపతి, ఉపాధ్యక్షులుగా నాగరాజు, మాసపాక కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా మాసపాక సుకేష్, కార్యదర్శిగా మాసపాక రమేష్, యూత్ అధ్యక్షులు బింగి నరేష్, ఎస్సి సెల్ అధ్యక్షులుగా మాసపాక ప్రవీణ్, బీసీ సెల్ అధ్యక్షులుగా సున్నం సురేందర్, బీసీ ఉపాధ్యక్ష జూపల్లి హరీకృష్ణ ను కందూరి ఐలయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సి సెల్ మండల అధ్యక్షులు కర్రోళ్ల ప్రవీణ్, మండల యూత్ అధ్యక్షులు రాగం వెంకటేష్, ప్రధాన కార్యదర్శి గుర్రం ఎల్లం, పీటి వెంకటాపూర్ ఉపసర్పంచ్ బుర్రి కర్ణాకర్, సీనియర్ నాయకులు మద్దూరి సుధాకర్ రెడ్డి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# న్యాయం కోసం వస్తే చావును కోరిన అధికారి

## - గజ్వేల్ ఎమ్మార్వో నిర్వాకంపై నిరసనల జ్వాలలు!

## - అధికారి తీరుపై రైతు ప్రతినిధుల ఆగ్రహం

గజ్వేల్, 10 అక్టోబర్ 2026 (విజన్ ఆంధ్ర) : వ్యవసాయ భూమి సమస్యతో తీవ్ర మానసిక ఆందోళన చెందుతూ న్యాయం కోసం తహసీల్దార్ కార్యాలయానికి వచ్చిన ఒక రైతు పట్ల సిద్దిపేట జిల్లా గజ్వేల్ ఎమ్మార్వో అత్యంత నిర్లక్ష్యంగా, అవహేళనగా వ్యవహరించడం కలకలం రేపుతోన్న వీడియో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ల్యాండ్ సమస్య పరిష్కారం కోసం అధికారిని ఆశ్రయించిన రైతుతో మాట్లాడే క్రమంలో ఎమ్మార్వో, “నువ్వు ఇంకా పురుగుల మందు తాగలేదా.. బతికే ఉన్నావా?” అంటూ దారుణమైన రీతిలో వ్యాఖ్యానించినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఆవేదనతో ఉన్న రైతు “నా పరిస్థితి చూసి నవ్వుతారా?” అని ప్రశ్నించగా, “అవును.. నవ్వు వస్తది, బరాబర్ వస్తది” అని బాధ్యతారాహిత్యంగా బదులిచ్చినట్లు తెలిసింది. సాగుభూమి సమస్యలతో సతమతమవుతున్న రైతులకు కొండంత అండగా నిలవాల్సిన బాధ్యతాయుతమైన అధికారి స్థానంలో ఉండి, ఇలాంటి నిర్దయగా మాట్లాడటం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. మాజీ



ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ నియోజకవర్గంలోనే రైతుకు ఇలాంటి చేదు అనుభవం ఎదురుకావడం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ ఘటనపై ప్రజా సంఘాలు, రాజకీయ నాయకులు, రైతు ప్రతినిధులు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. న్యాయం చేయాల్సిన అధికారులే ప్రాణాలు తీసుకునేలా ప్రేరేపించేలా మాట్లాడటం శోచనీయమని పేర్కొన్నారు.

# బెల్లంపల్లిలో మెగా రక్తదాన శిబిరం

బెల్లంపల్లి అక్టోబర్ 10 విజన్ ఆంధ్ర : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజాసేవా ప్రస్థానాన్ని పురస్కరించుకుని సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా బెల్లంపల్లిలో నియోజకవర్గ స్థాయి మెగా రక్తదాన శిబిరాన్ని సేవా సంకల్ప్ అభియాన్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు శ్రీదేవి, జిల్లా కన్వీనర్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు పట్టి వెంకటకృష్ణ ముఖ్య అతిథులుగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తలసేమియా, సికిల్ సెల్ వ్యాధులతో బాధపడుతున్న వారికి రక్తం ఎంతో అవసరమని, రక్తదానం ప్రాణదానంతో సమానమని పేర్కొన్నారు. మోదీ 25 ఏళ్ల ప్రజాసేవను పురస్కరించుకుని బీజేపీ నాయకులు సమిష్టిగా కృషి చేసి శిబిరాన్ని విజయవంతం చేయడం అభినందనీయమన్నారు. రక్తదానం చేసిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి వంగపల్లి వెంకటేశ్వర్లు, మహిళా మోర్చా నిర్మల్ జిల్లా ఇన్‌చార్జి నల్లుల సంగీత, జిల్లా కార్యదర్శులు రాచర్ల సంతోష్ కుమార్, వైద్య శ్రీధర్, పట్టణ





అధ్యక్షురాలు ధార కళ్యాణి, మండల అధ్యక్షులు సూరం సంపత్ కుమార్, గజెల్లి రాజ్ కుమార్, మంగలి శేఖర్, కొంక సత్యనారాయణ, సీనియర్ నాయకులు పులుగం తిరుపతి, మద్దెల శ్రీనివాస్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గత సంవత్సరం రావణవధ దహనం

○ కార్యక్రమానికి మున్సిపల్ ప్రజాధనం ఖర్చు చేశారు

○ స్థానిక మంత్రి పొన్నం ఖర్చు చేశారని అబద్దపు ప్రచారాలు చేశారు

○ బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర అక్టోబర్ 10 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మున్సిపాలిటీలో గత సంవత్సరం రావణ వధ దహనం కార్యక్రమం చేయుటకు మున్సిపాలిటీ నుండి మూడు లక్షల రూపాయలు కేటాయించారని మున్సిపాలిటీ ప్రజల నుండి నల్ల బిల్లులు ఇంటి బిల్లులు వివిధ టాక్స్ ల ద్వారా వసూలు చేసి మూడు లక్షల రూపాయలు మూడు నిమిషాలలో తగులబెట్టారని సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ బీఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్ ఆరోపించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో ఎప్పుడూ లేని సంస్కృతిని ఎవరి అండదండలతో ఇటువంటి దిక్కుమాలిన పనులు చేస్తున్నారని బిఎస్పి పార్టీ పక్షాన ప్రశ్నించారు. కొందరు నాయకులు మంత్రి పొన్నం ప్రభాకర్ మొత్తం రావణ దహన ఖర్చు పెట్టాడని బయట ప్రచారం చేయడం జరిగిందని,కానీ మున్సిపల్ టెండర్ ద్వారా 3 లక్షల రూపాయలు ఈ కార్యక్రమానికి కేటాయించడం జరిగిందన్నారు. ప్రజల సొమ్ము అంటే మున్సిపాలిటీకి విలువ లేదా అని అన్నారు. కొందరు మాత్రం సొంతంగా డబ్బులు పెట్టుకుని రావణ దహన కార్యక్రమం చేస్తున్నామని ప్రచారం చేసుకున్నారని,ఇప్పటికైనా ప్రజల డబ్బు విషయంలో నిర్లక్ష్య ధోరణి మానుకోవాలని, ప్రజాధనంపై నిర్లక్ష్యం ప్రదర్శిస్తే ఊరుకోమని బీఎస్పీ పార్టీ పక్షాన హెచ్చరించారు.

# డంపింగ్ యార్డుతో విద్యార్థినులకు అవస్థలు

➔ దుర్వాసనతో డబుల్ బెడ్‌రూమ్ వాసులకూ ఇబ్బందులు

➔ మహిళా డిగ్రీ కళాశాల పక్కనే చెత్త కుప్పలు

➔ యార్డును తక్షణమే తరలించాలని అధికారులకు ఎమ్మెల్యే వివేకానంద్ ఆదేశం

కుత్బుల్లాపూర్, అక్టోబర్ 10 (విజన్ ఆంధ్ర): నిజాంపేట్‌లోని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సముదాయాల సమీపంలో ఉన్న డంపింగ్ యార్డు స్థానికులకు, నూతనంగా నిర్మిస్తున్న మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులకు ఇబ్బందిగా మారింది. చెత్త నుంచి వెలువడుతున్న దుర్వాసనతో తీవ్ర అసౌకర్యం కలుగుతోందని కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన బీఆర్ఎస్ శాసనసభాపక్ష విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ సంబంధిత ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడి, డంపింగ్ యార్డును అక్కడి నుంచి తక్షణమే తరలించాలని ఆదేశించారు.

నిజాంపేట్ సర్కిల్ పరిధిలో సుమారు నాలుగు ఎకరాల విస్తీర్ణంలో, 42 గదులతో అన్ని రకాల వసతులతో నిర్మిస్తున్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల నిర్మాణ పనులను ఎమ్మెల్యే అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కళాశాలలో కల్పిస్తున్న వసతులను సమీక్షించారు. ఈ సందర్భంగా కళాశాలకు ఆనుకొని డంపింగ్ యార్డు ఉండటంతో విద్యార్థినులు దుర్వాసనతో ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉందని ప్రిన్సిపాల్ డాక్టర్ ఇష్రత్, సిబ్బంది ఎమ్మెల్యేకు వివరించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో నివసిస్తున్న



ప్రజలు కూడా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. విద్యార్థినుల ఆరోగ్యం, చదువుకు ఇబ్బందులు కలగకుండా, స్థానిక ప్రజలకు దుర్వాసన సమస్య లేకుండా డంపింగ్ యార్డును వెంటనే తరలించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈడబ్ల్యూఎస్ డీఈఈ సంధ్యారాణి, ఏఈ ప్రసాద్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇష్రత్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి. ప్రవంతి, డిగ్రీ అధ్యాపకులు బి. నూతన, సుచరిత, సీఎంసీ నిజాంపేట్ సర్కిల్ పారిశుద్ధ్య అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ చిన్నారుల కోసం కుర్చీలు, గోడ గడి యారం బహూకరణ

జన్నారం , అక్టోబర్ 10 (విజన్ ఆంధ్ర) :అంగన్వాడీ చిన్నారుల కోసం వార్డు సభ్యుడు కుర్చీలు, గోడ గడియారాన్ని బహుకరించారు. జన్నారం మండ లంలోని తిమ్మాపూర్ గ్రామపంచాయతీ ఏడవ వా ర్డు సభ్యులు బోర్లకుంట శివశంకర్ శుక్రవారం రోజు న గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం చిన్నారులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో కుర్చీలతో పాటు గోడ గడియారాన్ని బహూకరిం చారు. అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అవస రమైన మౌలిక సదు పాయాల కల్పనకు తనవం తు సహకారం అందిం చడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచ ర్ జాడి సంజీవరా ణి, ఆయా మమత, మాజీ స ర్పంచ్ జాడి గంగాధర్, మల్లయ్య, వెంకట్, రాజన్న, లచ్చ య్య తదితరులు పాల్గొన్నారు.

# పొట్టకూటి కోసం ప్రాణాలతో చెలగాటం



-గూడ్స్ వాహనాలలో కూలీల తరలింపు

-నిర్లక్ష్యపు డ్రైవింగ్... నిత్య ప్రమాదాలు

-ట్రాక్టర్లలో పెద్ద సౌండ్ బాక్సులు, భారీ శబ్దాలతో పాటలు

-నిబంధనలు పాటించని వాహనదారులు

-పట్టించుకోని అధికారులు



వాజేడు,అక్టోబర్10(విజన్ ఆంధ్ర): వాజేడు మండలానికి చత్తీస్ ఘడ్ రాష్ట్రం సరిహద్దు గ్రామాల నుంచి వలస కూలీలు నిత్యం పనుల కోసం వస్తుంటారు. బతుకుదెరువు కోసం పొట్ట చేత పట్టుకుని ప్రయాణం చేస్తున్న కూలీలను గూడ్స్ వాహనాలు, ట్రాక్టర్లు, జీపులు, టాటాఏస్, ఆటోలలో డ్రైవర్లు నిబంధనలకు విరుద్ధంగా పరిమితిని మించి ప్రయాణికులను తరలిస్తున్నారు. పరిమితికి మించి ప్రయాణం వారి ప్రాణం మీదకు తెస్తుంది. వాజేడు మండలంలో గతంలో కూలీలను తరలిస్తున్న సమయంలో రోడ్డు ప్రమాదాలు జరిగిన సంఘటనలు కూడా ఉన్నాయి. కనీసం డ్రైవర్ కూర్చొని వాహనం నడిపే వీలు లేకుండా ముందు సీట్లో కూలీలను కూర్చోబెట్టుకుంటున్నారు. ప్రయాణికులను మితిమీరిన వేగంతో తీసుకువెళ్తున్నారు. కూలీలను తీసుకువెళుతున్న ట్రాక్టర్లు అవగాహన లేని డ్రైవర్లు నడుపుతున్నారు. ట్రాక్టర్లలో కూలీలను ఎక్కించుకొని మితిమీరిన వేగంతో వెళ్తూ, భారీ శబ్దాలతో పాటలు పెట్టుకుంటున్నారు. ట్రాక్టర్లలో అమర్చే భారీ సౌండ్ బాక్సుల వల్ల విపరీతమైన శబ్ద కాలుష్యం ఏర్పడుతుంది. ఇది వృద్ధులు, చిన్నపిల్లలు, రోగులకు తీవ్ర ఇబ్బంది కలిగిస్తుంది. అంతేకాకుండా డ్రైవర్లు పాటలు లేదా భారీ శబ్దాల వల్ల వెనుక వస్తున్న వాహనాల హారన్‌లు లేదా ఇతర శబ్దాలను గమనించలేకపోవడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. మరి కొంతమంది చిన్న వయసులోనే అవగాహన లేకుండా తెలిసి తెలియని డ్రైవింగ్ చేస్తూ, మితిమీరిన వేగంతో వాహనాలను నడుపుతూ.. నియంత్రించలేక ప్రమాదాలకు కారణమవుతున్నారు. మండలంలో పోలీస్ అధికారులు తనిఖీలు చేపట్టి జరిమానాలు విధిస్తూ, హెచ్చరిస్తున్న అవి అప్పటికే పరిమితమవుతున్నాయి. కూలి పనులకు వెళ్లిన కుటుంబ సభ్యులు క్షేమంగా ఇంటికి చేరే వరకు ఆయా కుటుంబాలలో ఆందోళనే నెలకొంటుంది. కష్టజీవుల ప్రాణాలతో చెలగాటమాడే వారిపై చర్యలు తీసుకునే వారే కరువవడంతో ప్రైవేట్ వాహనదారుల యజమానులు, డ్రైవర్లదే ఇష్టారాజ్యం అవుతుంది. ఇప్పటికైనా సంబంధిత పోలీస్ అధికారులు స్పందించి నిబంధనలకు విరుద్ధంగా కూలీలను, ప్రయాణికులను తరలిస్తున్న వాహనదారులపై కఠిన చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని వాజేడు మండల వాసులు కోరుతున్నారు



## విద్యుత్ సమస్యపై రైతుల ఆందోళన

బెల్లంపల్లి అక్టోబర్ 10 విజన్ ఆంధ్ర : రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ బెల్లంపల్లి శివాలయం విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట రైతులు బైఠాయించి నిరసన తెలిపారు. బట్వాన్‌పల్లి సర్పంచ్ సింగతి రాజేష్, పెర్కపల్లి మాజీ కోఆప్షన్ సభ్యుడు రామగౌని అశోక్ గౌడ్, రైతు సంఘం నాయకుడు సింగతి రవి ఆధ్వర్యంలో మూడు గ్రామాల రైతులు ఆందోళనలో పాల్గొన్నారు. నాణ్యమైన విద్యుత్ సరఫరా లేక పంటలు ఎండిపోతు న్నాయని, మోటార్లు కాలిపోయి రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించా లని, లేనిపక్షంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు

## గట్ల నర్సింగాపూర్ స్టేజ్ వద్ద పొలంలోకి దూసుకెళ్లిన కారు

– బైక్‌ను తప్పించబోయి బోల్తా..

– దంపతులు, ఇద్దరు పిల్లలకు స్వల్ప గాయాలు



భీమదేవరపల్లి అక్టోబర్ 10 (విజన్ ఆంధ్ర): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్ల నర్సింగాపూర్ స్టేజ్ వద్ద రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఎదురుగా వస్తున్న మోటార్‌సైకిల్‌ను తప్పించబోయే క్రమంలో కారు అదుపుతప్పి బోల్తాపడి పక్కనే ఉన్న పొలంలోకి దూసుకెళ్లింది. హుస్నాబాద్ నుంచి హుజూరాబాద్ సమీపంలోని తమ స్వగ్రామానికి కారులో వెళ్తున్న అనిల్ కుమార్, అన్నపూర్ణ దంపతులు, వారి ఇద్దరు పిల్లలు ప్రమాద సమయంలో కారులో ఉ న్నారు. హైదరాబాద్‌లో ఇంటర్మీడియట్ చదువుతున్న తమ కుమార్తెను తీసుకుని వస్తుండగా ఈ ఘటన జరిగినట్లు సమాచారం. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న వారు స్వల్ప గాయాలతో బయటపడటంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

# న్యాయ చిక్కులు తొలగించండి..

- ●మున్సిపల్ కార్యాలయ నిర్మాణం చేపట్టండి!
- ● నిలిచిపోయిన నిజాంపేట్ మున్సిపల్ సర్కిల్ కార్యాలయ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే వివేకానంద్
- ●సర్వే నంబర్ 233/1లో నాలుగు ఎకరాల స్థలం కేటాయింపు
- ● రెవెన్యూ పరంగా సమస్యలు పరిష్కరించి పనులు ప్రారంభించాలని అధికారులకు ఆదేశం



కుత్బుల్లాపూర్, అక్టోబర్ 10 (విజన్ ఆంధ్ర): న్యాయపరమైన చిక్కులను తొలగించి, నిలిచిపోయిన నిజాంపేట్ మున్సిపల్ సర్కిల్ నూతన కార్యాలయ భవన నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ శాసనసభాపక్ష విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అధికారులను ఆదేశించారు. బాచుపల్లి మండలం పరిధిలోని సర్వే నంబర్ 233/1లో గతంలో శంకుస్థాపన చేసిన కార్యాలయ నిర్మాణ స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నిజాంపేట్ మున్సిపల్ సర్కిల్ కార్యాలయ నిర్మాణం కోసం గతంలో నాలుగు ఎకరాల స్థలాన్ని కేటాయించి శంకుస్థాపన చేసినప్పటికీ, కోర్టు సంబంధిత వివాదాల కారణంగా పనులు ప్రారంభం కాలేదని తెలిపారు. కార్యాలయ భవన నిర్మాణం నిలిచిపోవడంతో సంబంధిత అంశాలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు.

**రెవెన్యూ సమస్యల పరిష్కారానికి చర్యలు**

స్థలానికి సంబంధించి రెవెన్యూ పరమైన సమస్యలను పరిశీలించి, న్యాయపరమైన చిక్కుల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. సమస్యలను పరిష్కరించి, నిబంధనలకు అనుగుణంగా భవన నిర్మాణ పనులు ప్రారంభమయ్యేలా సమన్వయంతో వ్యవహరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు మల్లేశ్వర్‌రావు, సాయి, స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్లు గడిచినా పలిమెలకు అందని పాలన..

- ప్రజలను ఇంకా ఎన్నాళ్లు ఇబ్బంది పెడతారు
- మండలం పలిమెలలో.. ప్రభుత్వ కార్యాలయాలు మహాదేవపూర్‌లోనా,
- కార్యాలయాలను పలిమెలకు తరలించాలి
- ప్రజా కుల సంఘాల జేఏసీ చైర్మన్ పీక కిరణ్ మౌర్య డిమాండ్



మహాదేవపూర్ (పలిమేలా), అక్టోబర్ 10: (విజన్ ఆంధ్ర) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలం ఏర్పడి నేటికి పదేళ్లు గడుస్తున్నా, మండలానికి సంబంధించిన ప్రభుత్వ కార్యాలయాలు మహాదేవపూర్‌లోనే కొనసాగుతుండటం దురదృష్టకరమని ప్రజా కుల సంఘాల జేఏసీ చైర్మన్ పీక కిరణ్ మౌర్య ఆవేదన వ్యక్తం చేశారు. మండలం ఏర్పడినప్పటికీ ప్రజలకు స్థానికంగా ప్రభుత్వ పాలన అందుబాటులోకి రాకపోవడం పాలకులు, అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆయన విమర్శించారు.
ఈ సందర్భంగా పీక కిరణ్ మౌర్య మాట్లాడుతూ.. మండలం ఏర్పడి పదేళ్లు పూర్తయినా పలిమెల ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాలు అందుబాటులో లేకపోవడం ఏమిటని ప్రశ్నించారు. మండలానికి సంబంధించిన పనుల కోసం ప్రజలు మహాదేవపూర్‌కు వెళ్లాల్సి రావడం వల్ల పేదలు, రైతులు, వృద్ధులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రయాణ ఖర్చులతో పాటు సమయం వృథా అవుతూ ప్రజలు ఆర్థికంగా, మానసికంగా ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రజలకు పరిపాలనను చేరువ చేయాల్సిన ప్రభుత్వం, ప్రజలే ప్రభుత్వ కార్యాలయాల కోసం దూరప్రాంతాలకు వెళ్లే పరిస్థితిని కొనసాగించడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వాలు మారుతున్నా, పాలకులు మారుతున్నా పలిమెల ప్రజల సమస్యకు మాత్రం పరిష్కారం లభించకపోవడం బాధాకరమన్నారు. పలిమెల మండలం ఏర్పాటు చేసినప్పుడు ప్రజల్లో ఎన్నో ఆశలు కల్పించారు. కానీ పదేళ్లు గడిచినా ఆ ఆశలు నెరవేరకపోవడం ప్రజలను నిరాశకు గురిచేస్తోంది. ఇప్పటికైనా జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి పలిమెల మండలానికి సంబంధించిన ప్రభుత్వ కార్యాలయాలను పలిమెలలోనే ఏర్పాటు చేయాలని కిరణ్ మౌర్య డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ అజ్మీర ఫుల్ సింగ్ నాయక్. కో కన్వీనర్ రామగిరి రాజు. తదితరులు పాల్గొన్నారు

# పట్టభద్రుల ఓటరు నమోదుపై బీఆర్ఎస్ ప్రత్యేక దృష్టి

- ➜ ఇంటి నుంచే ఓటరు నమోదు కార్యక్రమం ప్రారంభించాలి: ఎమ్మెల్యే కేపీ వివేకానంద్
- ➜ యువత సమస్యలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- ➜ కుత్బుల్లాపూర్‌లో భారీ మెజారిటీ సాధించేలా కృషి చేయాలి

కుత్బుల్లాపూర్, అక్టోబర్ 10 (విజన్ ఆంధ్ర): మహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఓటరు నమోదు కార్యక్రమంపై బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక దృష్టి సారించాలని బీఆర్ఎస్ శాసనసభాపక్ష విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పిలుపునిచ్చారు. పట్టభద్రులందరినీ గుర్తించి ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేయించడంతోపాటు, ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి విజయానికి సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సీఎంసీ నిజాంపేట సర్కిల్ పరిధిలోని ప్రగతినగర్ ఉన్నికృష్ణన్ పార్కులో నిర్వహించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల అవగాహన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఓటరు నమోదు ప్రక్రియ, ఓటు హక్కు ప్రాధాన్యం, ఎన్నికల ప్రచారంలో అనుసరించాల్సిన కార్యాచరణపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.



**ఇంటి నుంచే ఓటరు నమోదు ప్రారంభించాలి**

పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమం ముందుగా తమ ఇళ్ల నుంచే ప్రారంభం కావాలని ఎమ్మెల్యే సూచించారు. కుటుంబ సభ్యులతోపాటు కాలనీలు, డివిజన్లలోని పట్టభద్రులను గుర్తించి, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకునేలా చూడాలన్నారు. గతంలో ఓటు వేసిన పట్టభద్రులు సైతం తాజా ఎన్నికల ప్రక్రియకు అనుగుణంగా తమ పేర్ల నమోదును నిర్ధారించుకుని, అవసరమైతే తిరిగి నమోదు చేసుకోవాలని సూచించారు.

**యువత సమస్యలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి**

రాష్ట్రంలో కేసీఆర్ నాయకత్వాన్ని తిరిగి కోరుకుంటున్నవారు పెద్ద సంఖ్యలో ఉన్నారని, ప్రజలు ఆయన మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ఎదురుచూస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాల విధానాలు, యువతకు ఇచ్చిన హామీలు, వాటి అమలుపై ప్రజల్లో చర్చ జరిగేలా పార్టీ నాయకులు కృషి చేయాలని అన్నారు. యువత ఎదుర్కొంటున్న సమస్యలను



# వేరుశెనగల సబ్సిడీ బస్తాల్లో అంతా పచ్చిగా మరియు తాలు బొడిగలు మరియు నాపలు

## విత్తనాలు నాటిన మొలకెత్తవని రైతుల ఆవేదన



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర అక్టోబర్ 10 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ వ్యవసాయ అధికారులు శుక్రవారం నుండి స్థానికహుస్నాబాద్ మండల రైతులు ఒక్కరికి వేరు శేనగలు సబ్సిడీ వందశాతం బస్తా చొప్పున నాలుగు వందల బస్తాలు పంపిణి చేస్తున్నారు.కానీ ఈ సబ్సిడీ వేరుశనగల బస్తాలో అంతా పచ్చిగా మరియు తాలు బొడిగలు మరియు నాపలు ఉన్నదని

ఇదేనా మన ప్రజా ప్రభుత్వ సబ్సిడీ విత్తనాలు అని రైతులు ప్రశ్నిస్తున్నారు.మన హుస్నాబాద్ లో వంద శాతం వేరుశనగల విత్తనాల పరిస్థితి ఇలా ఉందన్నారు. ఈ వేరుశనగల పంపిణీ చేయడానికి అధికారులు ముందుగానే బాండ్ పేపర్ పై సంతకాలు తీసుకుంటున్నారని ఈ పంటలు వేయకపోతే రైతుబంధు గాని ప్రభుత్వ పథకాలు రద్దు అవుతాయని అధికారులు హెచ్చరిస్తున్నారని రైతులు ఆరోపించారు. కానీ వ్యవసాయ అధికారులు మాత్రం సబ్సిడీపై వచ్చిన వేరుశనగలు కచ్చితంగా రైతులు పంట వేయాలని, ప్రభుత్వానికి నివేదికలు పంపవలసి ఉంటుందని కొందరు రైతులు పంటలు వేయరని అందుకే ఇలా సంతకాలు తీసుకోవాల్సి వచ్చిందని తెలిపారు. ఇలాంటి వేరుశెనగలు అంతా పచ్చిగా మరియు తాలు బొడిగలు మరియు నాపలు ఉన్న వాటిని విత్తనాలు నాటితే మొలకెత్తవన్నారు. ఇప్పటికే దుక్కులు దీన్ని ఆర్థికంగా ఎకరానికి పదివేలకు పైగా చొప్పున ఖర్చు చేసామని విత్తనాలు మొలకెత్తకపోతే ఎవరు బాధ్యత వహిస్తారని రైతులను ఎవరు ఆదుకుంటారని అధికారులను రైతులు ప్రశ్నిస్తున్నారు.తాలు మరియు నాపలు మరియు బొడిగలు ఇలాంటి హుస్నాబాద్ సబ్సిడీ రైతు కేంద్రం నుండి తీసుకు వచ్చినవాటిని వెనుకకు పంపించి నాణ్యమైన మంచి విత్తనాలు తెప్పించాలని వ్యవసాయ అధికారులు జెడిఎ మరియు జిల్లా కలెక్టర్ కి రైతులు మరియు బిజెపి కిసాన్ సంఘ్ డివిజన్ ఇంచార్జి కవ్వ వేణుగోపాల్ రెడ్డి కోరుతున్నారు.

# గ్రామ గ్రామాన జెండా ఆవిష్కరణ కార్యక్రమం..

మహాదేవపూర్ అక్టోబర్ 10 (విజన్ ఆంధ్ర) : గ్రామ గ్రామాన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో భాగంగా మహాదేవపూర్ మండల తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో మహాదేవపూర్ లోని ఎర్ర చెరువు దగ్గర ఉన్న నిజాముద్దీన్ ఎస్టేట్లో మండల ఫోరం అధ్యక్షులు ఎండి అక్రముద్దీన్ జెండా ఆవిష్కరణ చేయడం జరిగినది . ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఫోరం అధికార ప్రతినిధి ఆన్కారి ప్రభాకర్ రాష్ట్ర ఫోరమ్ అధికార ప్రతినిధి డాక్టర్ అయుబుద్దీన్ మహా ముత్తారం ఫోరం మండల అధ్యక్షులు ఇంతియాజ్ బేగ్ సీనియర్ ఉద్యమకారులు జనగాం పోశం కారింగుల బాపూరావు పోత రమేష్ చిన్నన్న తదితర ఉద్యమకారులు పాల్గొన్నారు

# తీరొక్క పూలతో మెరిసిన బతుకమ్మ

## -తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా బతుకమ్మ సంబరాలు



స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 10, (విజన్ ఆంద్ర) : తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబరాలు మున్సిపల్ పరిధి ఘన్‌పూర్, శివునిపల్లి, చాగల్లు, మండలంలోని గ్రామాల్లో శనివారం నుంచి అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. తొమ్మిది రోజుల పాటు జరిగే ఈ పూల పండుగ కోసం మహిళలు తంగేడు, గునుగు, బంతి, చామంతి తదితర పూలతో బతుకమ్మలను పేర్చి, గౌరమ్మను పూజిస్తూ సంప్రదాయ పాటలతో ఆడిపాడారు. బతుకమ్మ వేడుకల సందర్భంగా గ్రామాలు, పట్టణాల్లో పండుగ వాతావరణం నెలకొంది. నిమజ్జన ప్రాంతాల్లో పారిశుధ్యం, విద్యుత్ దీపాలు వంటి చర్యలు చేపట్టారు. పండుగ ముగింపు సందర్భంగా ఈ నెల 18న సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యుత్ అలంకరణలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. తెలంగాణ ఆడపడుచుల ఆనందోత్సాహాలు, రాష్ట్ర సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేలా బతుకమ్మ సంబరాలు జరగనున్నాయి.

# చదువుతో పాటు సంస్కృతీ సంప్రదాయాల పరిరక్షణ ముఖ్యం

## - ప్రగతి ఒకేషనల్ కళాశాలలో బతుకమ్మ ఉత్సవాలు



గజ్వేల్, 10 అక్టోబర్ 2026 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని ప్రగతి ఒకేషనల్ జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని కళాశాల ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది. రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలు, విద్యార్థుల సందడి, సంప్రదాయ పండుగ ఉత్సాహంతో కళాశాల ప్రాంగణం కళకళలాడింది. ఈ సందర్భంగా కళాశాల కరాస్పాండెంట్ అంబదాస్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే పూల పండుగ బతుకమ్మ ప్రకృతిని ఆరాధిస్తూ, పూలను పూజిస్తూ, ఆడపడుచులంతా ఒక్కచోట చేరి ఆనందోత్సాహాల మధ్య జరుపుకునే అపురూపమైన పండుగ బతుకమ్మ అని చెప్పారు. కళాశాల ప్రిన్సిపాల్ మెట్టయ్య చౌదరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చిన ఈ పండుగకు ప్రజల జీవితాల్లో ఎంతో విశిష్టమైన స్థానం ఉంది. తరతరాలుగా వస్తున్న ఆచార సంప్రదాయాలను కాపాడుతూ, తెలంగాణ సంస్కృతి గొప్పతనాన్ని భావితరాలకు పరిచయం చేసే పండుగగా బతుకమ్మ నిలుస్తోంది అని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. కళాశాల ప్రాంగణంలో పండుగ వాతావరణం వెల్లివిరిసింది. విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడంతో కళాశాల ఆవరణ అంతా సందడిగా మారింది. తెలంగాణ సంప్రదాయాలను ప్రతిబింబించేలా బతుకమ్మ వేడుకలను నిర్వహిస్తూ పండుగ విశిష్టతను చాటిచెప్పారు. పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించడం జరిగింది. ప్రకృతిలో లభించే వివిధ రకాల రంగురంగుల పూలను ఒకదానిపై మరొకటి పేర్చి బతుకమ్మను తయారు చేస్తారు. గునుగు, తంగేడు తదితర పూలతో పేర్చిన బతుకమ్మలు తెలంగాణ పల్లె సంస్కృతికి ప్రతీకగా నిలిచాయి . పూల సౌందర్యం, ప్రకృతి పరిమళం, సంప్రదాయాల కలయికతో బతుకమ్మ పండుగ ప్రత్యేకతను సంతరించుకుంది. ప్రగతి ఒకేషనల్ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఈ వేడుకల్లో విద్యార్థులు పండుగ ఉత్సాహాన్ని చాటుకున్నారు. విద్యతో పాటు సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన కలిగి ఉండటం కూడా ముఖ్యమనే సందేశాన్ని ఈ కార్యక్రమం తెలియజేసింది. నేటి ఆధునిక కాలంలో విద్యార్థులు చదువుతో పాటు మన పండుగలు, ఆచార వ్యవహారాలు, సామాజిక విలువల గురించి తెలుసుకోవడం అవసరం. అలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో మన సంస్కృతిపై గౌరవాన్ని పెంపొందించడంతో పాటు సంప్రదాయాల పరిరక్షణకు దోహదపడతాయి. ఈ కార్యక్రమంలో కళాశాల మహిళా ఉపన్యాసకులు వరలక్ష్మి, సంతోషి, కల్పన, భవాని, ఆస్మా ఖానం ఉపన్యాసకులు భాస్కర్ రెడ్డి, బిక్షపతి, అనిల్, కృష్ణ, కనకరాజు, మహిపాల్, సాయినాథ్, భానుచందర్, దివాకర్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

**- మండపాల వద్ద ఎలాంటి లక్కీ డ్రాలు స్కీములు నిర్వహించరాదు**

**- హుస్నాబాద్ ఏసీపీ సదానందం**

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర అక్టోబర్ 10 : దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని,విగ్రహాల ప్రతిష్ఠాపన,ఊరేగింపుల నిర్వహణకు పోలీసులకు ముందస్తు సమాచారం తప్పనిసరని సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఏసీపీ సదానందం తెలిపారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలను భక్తులందరూ భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని హుస్నాబాద్ ఏసీపీ పిలుపునిచ్చారు. ఉత్సవాల సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని మండపాల నిర్వాహకులు పోలీసుల మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. దుర్గాదేవి విగ్రహాల ప్రతిష్ఠాపన, ఊరేగింపులు నిర్వహించదలచిన నిర్వాహకులు ముందుగా తెలంగాణ పోలీస్ పోర్టల్ ద్వారా సమాచారం అందించి, సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఇంటిమేషన్ ఫారాలను సమర్పించాలని స్పష్టం చేశారు. రహదారులు, కాలిబాటలు, ప్రజలు మరియు వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగించే ప్రదేశాల్లో మండపాలను ఏర్పాటు చేయరాదని,ప్రతి మండపం వద్ద నిర్వాహకులు తప్పనిసరిగా సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు.

దుర్గాదేవి మండపాల వద్ద ఎలాంటి లక్కీ డ్రాలు, స్కీములు నిర్వహించరాదని,బహుమతులు అందించే పేరుతో లక్కీ డ్రాలు లేదా ఇతర ఆకర్షణీయ కార్యక్రమాలు నిర్వహించకూడదు. నిర్వాహకులు ఈ సూచనను తప్పనిసరిగా పాటించాలన్నారు. ఏదైనా అత్యవసర పరిస్థితి ఎదురైనా, అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపించినా వెంటనే డయల్-112కు లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు. ప్రజలందరూ పోలీసులకు సహకరించి, దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా, సురక్షితంగా నిర్వహించుకోవాలని తెలిపారు.



# ఎస్ఐఆర్ అక్రమాలపై ఎన్నికల ప్రధానాధికారి రాజీనామా చేయాలి: ఎమ్మెల్యే వినోద్

బెల్లంపల్లి అక్టోబర్ 10 విజన్ ఆంధ్ర: ఎస్ఐఆర్ ప్రక్రియలో అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ ఎన్నికల ప్రధానాధికారి జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని ఎమ్మెల్యే గడ్డం వినోద్ డిమాండ్ చేశారు.

ఈ మేరకు బెల్లంపల్లి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా నుంచి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వరకు పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి నిరసన ర్యాలీ నిర్వహించారు.

అనంతరం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ అరెస్టును ఖండించారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ పారదర్శకంగా జరగాలని, అర్హులైన ఓటర్లు తమ ఓటు హక్కును కోల్పోకుండా చూడాలని డిమాండ్ చేశారు. ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ పేర్లను పరిశీలించుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు బండి ప్రభాకర్, మున్సిపల్ చైర్‌పర్సన్ దావ స్వాతి , కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, దావరమేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పెయింటింగ్ యూనియన్‌కు స్థలం - ఎమ్మెల్యే హామీ

బెల్లంపల్లి అక్టోబర్ 10 విజన్ ఆంధ్ర : ఇతర ప్రాంతాల నుంచి వచ్చి బెల్లంపల్లి నియోజకవర్గంలోని మండలాల్లో పెయింటింగ్ పనులు చేయడంతో స్థానిక పెయింటర్లు ఉపాధి అవకాశాలు కోల్పోతూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నియోజకవర్గ పెయింటింగ్ అండ్ పుట్టీ యూనియన్ అధ్యక్షుడు ఎండీ ఆసిఫ్ ఎమ్మెల్యే గడ్డం వినోద్ దృష్టికి తీసుకెళ్లగా, యూనియన్ కార్యాలయానికి త్వరలో స్థలం కేటాయిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.

యూనియన్ గౌరవ అధ్యక్షుడు బండి ప్రభాకర్ తన తరఫున రూ.50 వేల ఆర్థిక సహాయం అనారోగ్యం, మరణం వంటి సందర్భాల్లో బాధిత యూనియన్



సభ్యులకు ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు.

నియోజకవర్గంలోని పెయింటర్లందరూ యూనియన్‌లో చేరి సంఘం బలోపేతానికి సహకరించాలని ఎండీ ఆసిఫ్ కోరారు.

# ఆర్టీసీ ఎన్నికల్లో ఎర్రజెండా సత్తా చాటింది

- **రాష్ట్రవ్యాప్తంగా ఎంప్లాయీస్ యూనియన్‌కు ఘన విజయం**
- **ఐదు డిపోల్లోనూ బస్సు గుర్తుకు కార్మికుల పట్టం**
- **ఆర్టీసీ పరిరక్షణ పోరాటాల్లో కార్మికులకు అండగా ఉంటాం: సీపీఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్**

కుత్బుల్లాపూర్, అక్టోబర్ 10 (విజన్ ఆంధ్ర): ఆర్టీసీ కార్మిక సంఘాల ఎన్నికల్లో ఎర్రజెండా బలపరిచిన ఎంప్లాయీస్ యూనియన్ ఘన విజయం సాధించడం కార్మికుల్లో వామపక్ష భావజాలంపై ఉన్న నమ్మకానికి నిదర్శనమని సీపీఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు ఆరు వేలకుపైగా ఓట్ల ఆధిక్యంతో యూనియన్ విజయం సాధించడం కార్మికుల ఐక్యతకు ప్రతీకగా నిలిచిందని పేర్కొన్నారు. జీడిమెట్ల డిపోలో నిర్వహించిన విజయోత్సవ సభలో ఆయన మాట్లాడారు.

**ఐదు డిపోల్లోనూ యూనియన్ హవా**

మేడ్చల్ జిల్లా పరిధిలోని జీడిమెట్ల, కూకట్‌పల్లి, ఉప్పల్, చెంగిచెర్ల, కుషాయిగూడ డిపోల్లో సీపీఐ మద్దతుతో బరిలోకి దిగిన ఎంప్లాయీస్ యూనియన్ బస్సు గుర్తుపై పోటీ చేసి అత్యధిక మెజారిటీతో విజయం సాధించిందని ఉమామహేష్ తెలిపారు. కార్మికుల సంక్షేమం, ఆర్టీసీ



పరిరక్షణే లక్ష్యంగా యూనియన్ సాగిస్తున్న పోరాటాలకు ఈ ఫలితం ప్రజామోదాన్ని చాటుతోందన్నారు. అధికారంలో ఉన్న ప్రభుత్వం ఎన్ని ప్రలోభాలకు గురిచేసినా కార్మికులు తమ విశ్వాసాన్ని చాటుకున్నారని పేర్కొన్నారు.

**అధికార బలానికి.. కార్మిక ఐక్యతే సమాధానం**

ఈ ఎన్నికలను నీతి, నిజాయితీకి, అధికారం, డబ్బు, అహంకారానికి మధ్య జరిగిన పోరాటంగా కార్మికులు భావించారని ఉమామహేష్ వ్యాఖ్యానించారు. ఎర్రజెండాపై కార్మికులకు ఉన్న విశ్వాసమే విజయానికి ప్రధాన కారణమని అన్నారు. రాబోయే రోజుల్లోనూ ప్రజలు, కార్మికులు వామపక్షాల వైపు మొగ్గుచూపుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే పురపాలక ఎన్నికల్లో సీపీఐ బలపరిచే అభ్యర్థుల విజయానికి పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

**ఆర్టీసీ పరిరక్షణకు అండగా ఉంటాం**

ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలనే డిమాండ్ సాధించే వరకు ఎంప్లాయీస్ యూనియన్, ఐక్య కార్యాచరణ సమితి చేపట్టే పోరాటాలకు సీపీఐ మద్దతుగా నిలుస్తుందని ఉమామహేష్ స్పష్టం చేశారు. ఆర్టీసీ కార్మికుల హక్కులు, సంక్షేమం, సంస్థ పరిరక్షణ కోసం జరిగే ఉద్యమాల్లో పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. జీడిమెట్ల డిపో యూనియన్ కార్యదర్శి డేనియల్, అధ్యక్షుడు పాషా ఆధ్వర్యంలో విజయోత్సవ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి స్వామి, సహాయ కార్యదర్శి హరినాథ్‌రావు, రాములు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, నాయకులు నరసింహారెడ్డి, మండల అధ్యక్షుడు బాబు, మహేందర్, బి.ఎల్. నారాయణ, బాలయ్య, రాజేష్, కయ్యుం, భాస్కర్, శేఖర్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## ఎస్. జి. ఎఫ్ అండర్ 19 క్రికెట్ క్రీడాకారుల ఎంపిక

బెల్లంపల్లి అక్టోబర్ 10 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి లోని ఎంఎంసీసీ క్రికెట్ అకాడమీ లో అసిఫాబాద్ మంచిర్యాల జిల్లాల ఎస్. జి. ఎఫ్ అండర్ 19 క్రికెట్ బాల బాలికల ఎంపిక శుక్రవారం నిర్వహించారు. ఈ పోటీలలో సుమారు వందమంది విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో నుంచి 22 మంది విద్యార్థులను ఉమ్మడి జిల్లా జట్టుకు ఎంపిక చేశారు. త్వరలో ఉమ్మడి జిల్లా జట్టు ఫైనల్ ఎంపిక నిర్వహిస్తామని ఎస్ జి ఎఫ్ కార్యదర్శి, ఫిజికల్ డైరెక్టర్ బాబురావు తెలిపారు. ఈ పోటీలలో పెద్దనపల్లి సర్పంచ్ శరత్, మురళి మెమోరియల్ క్రికెట్ అకాడమీ ముఖ్య కార్యదర్శి అల్లం వెంకటేశ్వర్లు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అంజయ్య, అభ్యాస కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

## కోల్ ఇండియా బాడీ బిల్డింగ్ పోటీలకు ఎంపిక..



బెల్లంపల్లి అక్టోబర్ 10 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి ఏరియాలోని గోలేటి సి ఈ ఆర్ క్లబ్బులో శుక్రవారం జరిగిన సింగరేణి కంపెనీ లెవెల్ బాడీ బిల్డింగ్ పోటీలలో మందమర్రి లోని కేకే 5 గనిలో ఎలక్ట్రిషన్ గా పనిచేసే ఇరుకుల రాజు అత్యంత ప్రతిభ కనబరిచి కోలిండియా పోటీలకు ఎంపికయ్యాడు. 80 కిలోల విభాగంలో రాజు పాల్గొన్నాడు. 55 కిలోల విభాగంలో కృష్ణ స్వామి ద్వితీయ స్థానం పొందారు. త్వరలో కోల్ ఇండియా స్థాయిలో జరిగే పోటీలలో రాజు పాల్గొంటారు. రాజు కోల్ ఇండియా పోటీలకు ఎంపిక కావడం పట్ల బెల్లంపల్లి స్కై జిమ్ నిర్వాహకులు పి. సదానందం జిల్లా క్యారం అసోసియేషన్ కార్యదర్శి టి. రాజన్న, సీనియర్ క్రీడాకారులు అభినందనలు తెలిపారు

## టిపిటిఎఫ్ ( తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్)

# దంతాలపల్లి మండల శాఖ నూతన కమిటీ ఎన్నిక

### అధ్యక్షునిగా చింతల సురేష్, ప్రధాన కార్యదర్శిగా సంతోష్ కుమార్ ఎన్నిక



మహబూబాబాద్ బ్యూరో అక్టోబర్ 10(విజన్ ఆంధ్ర ): తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ దంతాలపల్లి మండల శాఖ నూతన కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. జిల్లా కార్యదర్శి తాళ్లూరి రవీందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో టి పి టి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింతల విష్ణువర్ధన్ రెడ్డి ముఖ్య అతిథి పాల్గొని మాట్లాడారు .ప్రభుత్వం పిఆర్సి కమిటీ రిపోర్టును వెంటనే తెప్పించుకొని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .కమిటీ కాలపరిమితి దాటిన ప్రభుత్వం కాల యాపన చేస్తున్నదని విమర్శించారు. జిల్లా కార్యదర్శి తాళ్లూరి రవీందర్ మాట్లాడుతూ ఉద్యోగులు, పెన్షనర్ల బకాయిలను వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలని కోరారు .అనంతరం సమావేశంలో నూతన కమిటీని



ఎన్నుకున్నారు .ఈ కార్యక్రమానికి సహాయ ఎన్నికల అధికారిగా తండ ప్రభాకర్ ,ఎన్నికల పరిశీలకులుగా కొండం జనార్ధన్ హాజరై ఎన్నిక నిర్వహించారు .మండల అధ్యక్షులుగా చింతల సురేష్ , మండల ప్రధాన కార్యదర్శిగా జి సంతోష్ కుమార్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా డి నగేష్, పి పావని, కార్యదర్శులుగా డి రవీంద్ర చారి, జి రమేష్, తమ్మి రమేష్, జిల్లా కౌన్సిలర్స్ కే. పద్మావతి, కే రామయ్య, ఆడిట్ కమిటీ కన్వీనర్ గా జాలిగా మాధవి , సభ్యులుగా బానోతు విజయ్, ఏ ప్రియాంక అకాడమిక్ సెల్ కన్వీనర్ కూరపాటి ఆంజనేయులు ,సభ్యులు జి నాగమణి, జీవోల కమిటీ కన్వీనర్ గా కీర్తి స్వప్న ఏక గ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి పి విష్ణువర్ధన్ రెడ్డి, తండ ప్రభాకర్, కే .జనార్ధన్ పరిశీలకులు ప్రకటించారు.లి

# ప్లాస్టిక్‌కు స్వస్తి.. క్లాత్ బ్యాగులే మేలు

కుత్బుల్లాపూర్, అక్టోబర్ 10 (విజన్ ఆంధ్ర): ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ పిలుపునిచ్చారు. పర్యావరణ హితమైన జీవనశైలిని ప్రోత్సహించడంలో భాగంగా శనివారం హైదరాబాద్‌లోని మోతీనగర్‌లో ఆయన క్లాత్ బ్యాగులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గోపిశెట్టి నిరంజన్ మాట్లాడుతూ.. నిత్యం మార్కెట్లకు, కూరగాయల కొనుగోలుకు వెళ్లేటప్పుడు ప్లాస్టిక్ కవర్లకు బదులుగా క్లాత్ బ్యాగులను వెంట తీసుకెళ్లడాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు. ప్లాస్టిక్ వినియోగం నేటి జీవితంలో భాగమైపోయిందని, దాని వల్ల మానవ ఆరోగ్యంతో పాటు పర్యావరణానికి కూడా తీవ్ర నష్టం వాటిల్లుతోందని పేర్కొన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని వీలైనంత వరకు తగ్గించి, పునర్వినియోగానికి అనువైన క్లాత్ బ్యాగులను ఉపయోగించాలని కోరారు. ఆరోగ్యకరమైన జీవనం,

**- ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడాలి**

**- క్లాత్ బ్యాగులను ఆవిష్కరించిన బీసీ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్**

స్వచ్ఛమైన పర్యావరణం కోసం ప్రజల్లో అవగాహన పెరగాల్సిన అవసరం ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించి ఆచరణలో మార్పు తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణ సమితి చైర్‌పర్సన్ లయన్ అన్యం కోటి రెడ్డి, దేవాదాయ శాఖ మాజీ చైర్మన్ బాకారం బుచ్చయ్య, మూసాపేట్ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ గోపిశెట్టి రాఘవేందర్, యువనేత లయన్ అన్నెం తనూజ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బంగారం కొనడానికి వెళ్లి.. కన్నబిడ్డను కోల్పోయిన తల్లిదండ్రులు!

- చింతల్‌లో విషాదం.. రసాయనం మింగి రెండేళ్ల చిన్నారి మృతి
- విష్ణు జువెలర్స్ ఎదుట కుటుంబ సభ్యుల ఆందోళన
- దుకాణంలో ప్రమాదకర రసాయనాల భద్రతపై ప్రశ్నలు

కుత్బుల్లాపూర్, అక్టోబర్ 10 (విజన్ ఆంధ్ర): బంగారు ఆభరణాలు కొనుగోలు చేయాలనే ఆశతో తల్లిదండ్రులతో కలిసి దుకాణానికి వెళ్లిన రెండేళ్ల చిన్నారి మృత్యువాత పడిన ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. హైదరాబాద్‌లోని చింతల్‌లో ఉన్న విష్ణు జువెలర్స్‌లో బంగారం నాణ్యతను పరీక్షించేందుకు ఉపయోగించే రసాయనాన్ని చిన్నారి మింగినట్లు సమాచారం. అస్వస్థతకు గురైన పాపను తల్లిదండ్రులు ఆసుపత్రికి తరలించి చికిత్స అందించినప్పటికీ ప్రాణాలు దక్కలేదు. ఈ ఘటన రెండు రోజుల క్రితం జరగ్గా, శనివారం వెలుగులోకి వచ్చినట్లు వార్తా కథనాలు పేర్కొన్నాయి.

ఆడుకుంటూ రసాయనం మింగిన చిన్నారి

చింతల్‌కు చెందిన గోపీకృష్ణ, జానకి దంపతులకు రెండేళ్ల కుమార్తె మిషా ఉంది. పండుగ సందర్భంగా బంగారు ఆభరణాలు కొనుగోలు చేసేందుకు దంపతులు తమ కుమార్తెతో కలిసి స్థానికంగా ఉన్న విష్ణు జువెలర్స్‌కు వెళ్లారు. తల్లిదండ్రులు ఆభరణాలను పరిశీలిస్తున్న సమయంలో చిన్నారి అక్కడ ఉన్న బంగారం పరీక్షించే రసాయనాన్ని నోట్లో వేసుకున్నట్లు సమాచారం. దీంతో పాప తీవ్ర అస్వస్థతకు గురవడంతో వెంటనే ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ చిన్నారి మృతి చెందింది.

యాజమాన్యం నిర్లక్ష్యమే కారణమంటూ ఆరోపణలు

కన్నకూతురిని కోల్పోయిన తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ప్రమాదకర రసాయనాన్ని చిన్నారికి అందుబాటులో ఉంచడం వల్లే ఈ దుర్ఘటన జరిగిందని వారు దుకాణం యాజమాన్యంపై ఆరోపణలు చేశారు. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ దుకాణం ఎదుట ఆందోళనకు దిగినట్లు వార్తా కథనాలు వెల్లడించాయి. అయితే, ఈ ఆరోపణలపై దుకాణం యాజమాన్యం వివరణ, అధికారుల నిర్ధారణ అందుబాటులో లేవు.

ప్రమాదకర రసాయనాల భద్రతపై చర్యలు తీసుకునేదెప్పుడు?

బంగారం పరీక్షించడానికి ఉపయోగించే రసాయనాలు ఎంత ప్రమాదకరమైనవో ఈ ఘటన మరోసారి గుర్తుచేస్తోంది. ఆభరణాల దుకాణాల్లో ఇలాంటి పదార్థాలను పిల్లలకు అందకుండా భద్రపరచడం, పని ప్రదేశాల్లో తగిన జాగ్రత్తలు పాటించడం అత్యవసరం. చిన్నారి మృతికి దారితీసిన పరిస్థితులపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యుల నిర్లక్ష్యం నిర్ధారణ అయితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది. ఘటనపై పోలీసులు నమోదు చేసిన కేసు, దర్యాప్తు పురోగతి, బాధ్యులపై తీసుకున్న చర్యలకు సంబంధించిన అధికారిక వివరాలు తెలియాల్సి ఉంది.

## రైతుల పక్షాన అక్టోబర్ 23 నుంచి పాదయాత్ర

**– ఎమ్మెల్యే పాయల్ శంకర్, ఎంపీ గోడం నగేష్**

ఆదిలాబాద్ అర్బన్, అక్టోబర్ 10 (విజన్ ఆంధ్ర) : ఆదిలాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్, రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వర్షాభావ పరిస్థితులు, పంట దిగుబడులు తగ్గిపోవడంతో రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కొందరు ఆత్మహత్యలకు పాల్పడటం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు ఆర్థిక రక్షణ కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వ ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకంలో తెలంగాణను తక్షణమే చేర్చాలని డిమాండ్ చేశారు. గత, ప్రస్తుత ప్రభుత్వాలు రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమయ్యాయని విమర్శించారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం బీజేపీ, కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో అక్టోబర్ 23వ తేదీ నుంచి ఆదిలాబాద్ నుంచి హైదరాబాద్ వరకు పాదయాత్ర చేపట్టనున్నట్లు వారు ప్రకటించారు. ఈ పాదయాత్ర ద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి, కరువు పరిస్థితులపై చర్యలు, పంట నష్టపరిహారం మరియు రుణమాఫీ అమలు చేయించాలని కోరనున్నట్లు తెలిపారు. రైతన్నలకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు బ్రహ్మానంద్, కిసాన్ మోర్చా రాష్ట్ర, జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతు కుటుంబాలు సుభిక్షంగా ఉండాలని యేసయ్యను ప్రార్థిస్తున్నా

**- దొమ్మాటలో అగాపే సంపూర్ణ సువార్త సంఘం సిల్వర్ జూబ్లీ వేడుకల్లో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి**

దౌల్తాబాద్,అక్టోబర్ 10(విజన్ ఆంధ్ర): మండలంలోని దొమ్మాట గ్రామంలో అగాపే సంపూర్ణ సువార్త సంఘం 25వ వార్షికోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చర్చి నిర్వాహకులు ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యేసు ప్రభువు ఆశీస్సులు దుబ్బాక నియోజకవర్గ ప్రజలందరిపై సంపూర్ణంగా ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. నియోజకవర్గంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, పాడిపంటలు సుభిక్షంగా పండాలని ఆకాంక్షించారు. రైతుల కళ్లలో ఆనందం కనిపించాలని, ప్రతి పొలంలో పచ్చని పంటలు పరవళ్లు తొక్కాలని, ప్రతి రైతు కుటుంబం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని యేసయ్యను ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు.

ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో జీవించాలని, ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. యేసు ప్రభువు కృపాకటాక్షాలు అందరిపై ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. అగాపే సంపూర్ణ సువార్త సంఘం 25 ఏళ్ల ఆధ్యాత్మిక ప్రస్థానం మరింత విజయవంతంగా కొనసాగాలని, భవిష్యత్తులోనూ ప్రజలకు ఆధ్యాత్మిక సేవలు అందిస్తూ



ముందుకు సాగాలని ఆకాంక్షించారు. యేసు ప్రభువు ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. ఆయనతో పాటు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సయ్యద్ రహీమొద్దీన్,రణం శ్రీనివాస్ గౌడ్,నర్ర రాజేందర్,కొమ్మెర వెంకట్ రెడ్డి,వంచ జనార్దన్ రెడ్డి, ఉమ్మడి నర్సింహా రెడ్డి,గాజులపల్లి సర్పంచ్ వంజా స్వామి,లింగరాజ్ పల్లి సర్పంచ్ ప్రకాశ్ తదితరులున్నారు.

# గ్రామాభివృద్ధికి సల్మాన్ కృషి మరువలేనిది...

**- సల్మాన్ ఆశయాలు,..ఆలోచనలు ముందుకు తీసుకెళ్లాలి**

**- గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సాహం అందించాలి**

**- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

మహాదేవపూర్ అక్టోబర్ 10 (విజన్ ఆంధ్ర) : మహదేవ్‌పూర్ గ్రామాభివృద్ధికి మాజీ ఉపసర్పంచ్ సల్మాన్‌ఖాన్ చేసిన కృషి మరువలేనిదని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మహదేవ్ పూర్ లో మాజీ ఉప సర్పంచ్ సల్మాన్ ఖాన్ స్మారకార్థంగా ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సల్మాన్‌ఖాన్ ఈనాడు మన మధ్యలో లేకపోవడం బాధాకరమని, ఇలాంటి కార్యక్రమం నిర్వహిస్తామని ఏనాడు ఊహించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మాటలు చెప్పడం కాదు చేయడం ముఖ్యమని అనేక విషయాల్లో గొప్ప సందేశం ఇచ్చాడని గుర్తు చేశారు. ఈనాడు



సర్పంచ్‌లకు ఉపసర్పంచ్‌లకు అనేక బేధాభిప్రాయాలు ఉంటున్న తరుణంలో మహదేవ్‌పూర్ సర్పంచ్ నిర్ణయానికి ఉపసర్పంచ్‌గా సల్మాన్ కట్టుబడి పనిచేశారని ఆయన అన్నారు. నమ్మకం, ధైర్యం, ఉత్సాహం సల్మాన్‌లో కన్పించేదన్నారు. సల్మాన్‌ఖాన్ స్మారకంగా నిర్వహించే క్రికెట్ టోర్నమెంట్ మంథని, మహదేవ్‌పూర్ క్రీడాకారులకు ఉపయోగపడాలన్నారు. ఈ ప్రాంత మట్టి బిడ్డలు ఏ అవకాశం వచ్చినా ఏమీ తీసిపోరని, త్రోబాల్‌లో పలిమెల మండలానికి చెందిన మట్టిబిడ్డ బంగారు పతకం సాధించిందన్నారు. ఎంతో మంది ప్రతిభ ఉన్న క్రీడాకారులు ప్రోత్సాహం లేక అవకాశాలు రాక ఆగిపోతున్నారని ఆయన వాపోయారు. ఈ ప్రాంతంలో చదువులు, క్రీడలకు ప్రోత్సాహం అంతగా లేదని అన్నారు. ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ క్రీడలు, చదువులకు అన్ని రంగాలకు ప్రోత్సాహం అందించాల్సిన అవసరం ఉందన్నారు. సల్మాన్‌ఖాన్ స్మారకంగా నిర్వహించే ఈ పోటీలు ఈ ఏడాది కాకుండా ప్రతి సంవత్సరం నిర్వహించాలని, అందుకు ప్రతి ఒక్కరు సహకారం అందించాలని, అలాగే తనవంతు సహకారం అందిస్తానని భరోసా ఇచ్చారు. గ్రామీణ క్రీడల ద్వారా క్రీడాకారులు తమ ప్రతిభను చాటి రాష్ట్ర దేశ స్థాయిలో గుర్తింపు పొందాలని ఆయన ఆకాంక్షించారు. క్రీడా నిర్వాహకులు బందు, ప్రాంత ప్రీతి లేకుండా చూడాలని, ఒకప్పుడు మంథనిలో ఇలాంటి పరిస్థితులే ఉండేవని, కానీ తాము బందు ప్రాంత ప్రీతికి వ్యతిరేకమని, వాటిని ఛేధిస్తూ గొప్పగా క్రీడలు నిర్వహించామని గుర్తు చేశారు. ఈ క్రీడలను గ్రామీణ క్రీడాకారులు క్రీడావైపుణ్యానికి ఉపయోగించుకుని గొప్ప క్రీడాకారులుగా ఎదుగాలని ఆయన ఆకాంక్షించారు.

# దసరా సెలవుల్లో ఇళ్ల భద్రతపై అప్రమత్తంగా ఉండాలి

**– జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్.**

భూపాలపల్లి అక్టోబర్ 10 (విజన్ ఆంధ్ర) రానున్న దసరా పండుగ సెలవుల నేపథ్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రజలు పెద్ద సంఖ్యలో తమ స్వగ్రామాలకు, బంధువుల ఇళ్లకు ప్రయాణాలు చేయనున్నందున, ఖాళీగా ఉండే ఇళ్లలో దొంగతనాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ శ్రీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ గారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, దసరా పండుగను దృష్టిలో ఉంచుకొని జిల్లా వ్యాప్తంగా, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలు, కాలనీలు, ఒంటరిగా ఉన్న ఇళ్ల పరిసరాల్లో పోలీస్ గస్తీని మరింత పటిష్టం చేసినట్లు తెలిపారు. రాత్రి వేళల్లో ప్రత్యేక మొబైల్ పెట్రోలింగ్ నిర్వహిస్తూ, బీట్ పోలీస్ వ్యవస్థను బలోపేతం చేసి, అనుమానాస్పద వ్యక్తులు, కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజలు ప్రయాణానికి వెళ్లే ముందు ఇళ్లకు బలమైన తాళాలు వేసుకోవాలని, విలువైన వస్తువులు, నగదు, బంగారం వంటి వాటిని ఇంట్లో ఉంచకుండా బ్యాంకు లాకర్లలో భద్రపరచుకోవాలని సూచించారు. అలాగే, తాము ఊరికి వెళ్తున్న విషయాన్ని నమ్మకమైన పొరుగువారికి, గ్రామ పెద్దలకు తెలియజేయడంతో పాటు, అవసరమైతే స్థానిక పోలీస్ స్టేషన్‌కు ముందుగానే సమాచారం అందించాలని తెలిపారు.

దసరా సెలవుల సమయంలో దొంగతనాలు, చైన్ స్నాచింగ్‌లు, ద్విచక్ర వాహనాల చోరీలు, ఇళ్లలోకి చొరబడి నేరాలకు పాల్పడే ప్రయత్నాలను అడ్డుకునేందుకు ముందస్తు చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. గతంలో నేరాలు నమోదైన ప్రాంతాలను గుర్తించి, ఆయా ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడంతో పాటు, పోలీస్ పెట్రోలింగ్‌ను ముమ్మరం చేసినట్లు వెల్లడించారు.

ప్రజలు తమ ఇళ్ల వద్ద ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాలు సక్రమంగా పనిచేస్తున్నాయో లేదో ముందుగానే తనిఖీ చేసుకోవాలని, ఇంటి తాళాల వివరాలు, ప్రయాణ వివరాలను సామాజిక మాధ్యమాల్లో బహిరంగంగా వెల్లడించవద్దని సూచించారు. అపరిచిత వ్యక్తుల కదలికలు లేదా అనుమానాస్పద పరిస్థితులు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

ప్రజల భద్రతే పోలీసుల ప్రాధాన్యత. పండుగ సెలవులను సురక్షితంగా జరుపుకోవడానికి ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, పోలీసులకు సహకరించాలని జిల్లా ఎస్పీ శ్రీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ విజ్ఞప్తి చేశారు.



## మామిడ్యాలలో బతుకమ్మ వేడుకల ఏర్పాట్లు

### – గ్రామ సర్పంచ్ ఎడ్ల పోచయ్య

గజ్వేల్ నియోజకవర్గం, 10 అక్టోబర్ 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా, ములుగు మండలం మామిడ్యాల గ్రామంలో బతుకమ్మ పండుగ ప్రారంభ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఎడ్ల పోచయ్య ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. మహిళలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బతుకమ్మ వేడుకలు జరుపుకునేలా గ్రామంలోని ప్రధాన కూడళ్ల వద్ద, చెరువు ప్రాంతాల్లో ట్రాక్టర్ సహాయంతో స్థలాలను దగ్గరుండి చదును చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎడ్ల పోచయ్య మాట్లాడుతూ "బతుకమ్మ పండుగ అంటే తెలంగాణ మహిళలకు అత్యంత ముఖ్యమైన, విశిష్టమైన పండుగ. తెలంగాణలోని ప్రతి గ్రామంలో పండుగ వాతావరణం సంతరించుకుంటుంది. గ్రామంలోని మహిళలందరూ ఒకచోటకు చేరి ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకునే గొప్ప సంస్కృతి ఈ పండుగ ప్రత్యేకత" అని పేర్కొన్నారు. వేడుకలను అత్యంత వైభవంగా, ఉత్సాహంగా జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కృష్ణ, వార్డు సభ్యులు రంగయ్య, అనిల్ చారి, బాలకృష్ణ, స్వామి, సర్దార్, గ్రామ పురప్రముఖులు పాల్గొన్నారు.

# అజాంనగర్ అటవీ ప్రాంతంలో దారుణం..

- వేటగాళ్ల ఉచ్చుకు రైతు మృతి..
- మాయమైన మృతదేహం!
- అటవీ ప్రాంతంలో అమర్చిన విద్యుత్ తీగలే ప్రాణం తీశాయా?

ట్రాక్టర్ డ్రైవర్లు తిరిగొచ్చేసరికి మృతదేహం అదృశ్యం.. - గ్రామంలో కలకలం.



భూపాలపల్లి అక్టోబర్ 10 (విజన్ ఆంధ్ర) భూపాలపల్లి మండలం అజాంనగర్ అటవీ ప్రాంతంలో దారుణం జరిగింది. అడవిలో పోడు భూమి సాగు కోసం రాత్రిపూట వెళ్లిన ఓ రైతు అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందినట్లు తెలిసింది. మృతదేహం కోసం అటు అటవీశాఖ సిబ్బంది, ఇటు గ్రామస్తులు అడవిలో జల్లెడ పడుతున్నారు. ఈ సంఘటన జిల్లాలో తీవ్ర కలకలం రేపింది. అజాంనగర్ గ్రామానికి చెందిన జడల అశోక్ (35) శుక్రవారం రాత్రి అజాంనగర్--నిమ్మగూడెం మధ్యనున్న అటవీ ప్రాంతంలో పోడు భూమి సాగు కోసం వెళ్లినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో వేటగాళ్లు వన్యప్రాణుల వేట కోసం అమర్చినట్లు భావిస్తున్న విద్యుత్ తీగలు తగిలి విద్యుదాఘాతానికి గురై మృతి చెందినట్లు ప్రాథమిక సమాచారం.

- మృతదేహం ఏమైంది?

అశోక్ విద్యుత్ తీగలకు గురై మృతి చెందిన ఘటనను గమనించిన ట్రాక్టర్ డ్రైవర్లు గ్రామానికి వెళ్లి గ్రామస్తులకు సమాచారం అందించినట్లు తెలిసింది. అయితే గ్రామస్తులు ఘటనా స్థలానికి చేరుకునేలోపే మృతదేహం కనిపించకుండా పోయినట్లు స్థానికులు చెబుతున్నారు. దీంతో అసలు అక్కడ ఏం జరిగింది? మృతదేహం ఎక్కడికి వెళ్లింది? దానిని ఎవరైనా తరలించారా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ పరిణామం గ్రామస్తుల్లో ఆందోళనను మరింత పెంచింది.

- విద్యుత్ తీగలు అమర్చిందెవరు?

అటవీ ప్రాంతంలో వన్యప్రాణుల వేట కోసం విద్యుత్ తీగలు అమర్చినట్లు వస్తున్న ఆరోపణలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇలాంటి తీగలు మనుషుల ప్రాణాలకు ముప్పుగా మారుతున్నాయన్న ఆందోళన వ్యక్తమవుతోంది. అశోక్ మృతికి దారితీసిన పరిస్థితులు ఏమిటి? విద్యుత్ తీగలను ఎవరు అమర్చారు? మృతదేహం కనిపించకుండా పోవడానికి కారణమేంటి? అన్న అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది. ఈ ఘటనపై సంబంధిత అధికారులు సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని గ్రామస్తులు కోరుతున్నారు. అయితే ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు, మృతదేహం ఆచూకీ, అధికారిక ధ్రువీకరణ ఇంకా తెలియాల్సి ఉంది.

# కేసీఆర్ దూరదృష్టితోనే భూపాలపల్లి జిల్లా ఏర్పాటు

## మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి...

భూపాలపల్లి అక్టోబర్ 10 (విజన్ ఆంధ్ర ) జిల్లా ఏర్పాటులో మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ దూరదృష్టి, ప్రత్యేక చొరవ ఉన్నాయని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి అన్నారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లా గా ఏర్పడి పది సంవత్సరాలు కానున్న సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నేడు భూపాలపల్లి హనుమాన్ టెంపుల్ నుండి మెడికల్ కాలేజీ మీదుగా సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయం చేరుకొని కలెక్టర్ కార్యాలయం ఎదుట తెలంగాణ బాపు కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.

ఈ క్రమంలో హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అంబేద్కర్ విగ్రహానికి, ప్రో. జయశంకర్ సార్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ...

మారుమూల ప్రాంతంగా ఉన్న భూపాలపల్లిని జిల్లా కేంద్రంగా అభివృద్ధి చేసి, ప్రజలకు పరిపాలనను చేరువ చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని పేర్కొన్నారు.

జిల్లా ఏర్పాటు అనేది అప్పటికప్పుడు తీసుకున్న నిర్ణయం కాదని, ఈ ప్రాంత అభివృద్ధిపై కేసీఆర్ ఎంతో ముందుచూపుతో ఆలోచించి నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాను జనగామ,మహబూబాబాద్, భూపాలపల్లి జిల్లాలుగా విభజించాలనే ఆలోచన కేసీఆర్‌కు ముందుగానే ఉందని అప్పట్లో డెక్కన్ క్రానికల్‌లో పనిచేసిన సీనియర్ పాత్రికేయుడు కృష్ణారావు తనతో చెప్పినట్లు గుర్తుచేశారు.

2016 అక్టోబరు 11న కొత్త జిల్లాల ఏర్పాటుకు ఉత్తర్వులు జారీ చేయడం ద్వారా మారుమూల ప్రాంతాల అభివృద్ధికి కేసీఆర్ బాటలు వేశారని అన్నారు.ప్రో.జయశంకర్ పేరు మీద జిల్లా ఏర్పాటు చేయడం తెలంగాణ సమాజానికి గర్వకారణమని పేర్కొన్నారు.తెలంగాణ ఉద్యమానికి సలహాలు, సూచనలు అందించిన ప్రొఫెసర్ జయశంకర్ పేరును జిల్లాకు పెట్టడం ద్వారా కేసీఆర్ ఆయనకు సముచిత గౌరవం కల్పించారన్నారు.



భూపాలపల్లి ప్రజలు కేసీఆర్‌ను ఎప్పటికీ మరచిపోరని,ఆయనను తమ గుండెల్లో నిలుపుకుంటారని అన్నారు.

కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో భూపాలపల్లిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని వివరించారు. జిల్లా కలెక్టరేట్, పోలీసు సూపరింటెండెంట్ కార్యాలయం, ఆసుపత్రి, వైద్య కళాశాల, సింగరేణి కార్మికుల కోసం వెయ్యి నూతన క్వార్టర్లు, పేదల కోసం రెండు పడక గదుల ఇళ్లు, డిగ్రీ కళాశాల వంటి నిర్మాణాలు ప్రణాళికాబద్ధంగా చేపట్టినట్లు తెలిపారు.

జిల్లా కేంద్రంలో అవసరమైన ప్రభుత్వ కార్యాలయాలను ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు మెరుగైన పరిపాలనా సౌకర్యాలు కల్పించారని చెప్పారు.

గతంలో కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులను కలవాలంటే వరంగల్ వెళ్లాల్సి వచ్చేదని, ఒక్కోసారి రెండు రోజుల సమయం పట్టేదని గుర్తుచేశారు. ప్రస్తుతం జిల్లా కేంద్రంలోనే కలెక్టర్‌ను, ఇతర అధికారులను సులభంగా కలిసే అవకాశం ఏర్పడిందని తెలిపారు.

తెలంగాణలో గతంలో పది జిల్లాలు ఉండగా, కేసీఆర్ ప్రభుత్వం వాటిని 33 జిల్లాలకు విస్తరించి పాలనను ప్రజలకు చేరువ చేసిందని పేర్కొన్నారు.

మార్పు వస్తే ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు వస్తాయని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధిపై దృష్టి సారించడం లేదని విమర్శించారు. పాలన కంటే రాజకీయ విమర్శలు, ఎదురుదాడులకే ప్రాధాన్యం ఇస్తోందని ఆరోపించారు. రాష్ట్రంలో అవినీతి పెరిగిందని, కమీషన్లకు ప్రాధాన్యం ఇచ్చే పాలన సాగుతోందని విమర్శించారు.గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలతో పోలిస్తే ప్రస్తుత పాలనలో ఆశించిన పురోగతి కనిపించడం లేదని అన్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ తాగునీటి సరఫరా వంటి కార్యక్రమాలు తెలంగాణ అభివృద్ధిలో కీలకమని పేర్కొన్నారు. భూపాలపల్లి గ్రామపంచాయతీ స్థాయి నుంచి జిల్లా కేంద్రంగా ఎదగడానికి కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలే పునాదిగా నిలిచాయని చెప్పారు.తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ కీలక పాత్ర పోషించారని గండ్ర అన్నారు.

మహాత్మా గాంధీ దేశానికి స్వాతంత్ర్యం సాధించడం లో కీలక పాత్ర పోషించినట్లుగానే, సమైక్య పాలన నుంచి తెలంగాణకు విముక్తి కల్పించి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించడంలో కేసీఆర్ ప్రధాన పాత్ర పోషించారని పేర్కొన్నారు.

అందుకే తెలంగాణ ప్రజలు ఆయనను తెలంగాణ బాపుగా భావిస్తున్నారని అన్నారు.

విమర్శలు చేయడం కంటే గత పదేళ్లలో జరిగిన అభివృద్ధిని పరిశీలించాలని ప్రతిపక్షాలకు సూచించారు.జిల్లా ఏర్పాటుకు పదేళ్లు పూర్తవుతున్న సందర్భంగా ప్రజలు గతాన్ని స్మరించుకోవాలని,అభివృద్ధి ప్రస్థానాన్ని గుర్తు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో ప్రజలు,పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు భాగస్వాములు కావాలని కోరారు.జిల్లా ఆవిర్భావ దశాబ్ది వేడుకల్లో భాగంగా రేపు ఉ

సాయంత్రం:04:00 జూఏ కి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మహిళలతో బతుకమ్మ వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు.అనంతరం 12వ తేదీన జిల్లా కలెక్టరేట్‌లో అధికారులు, ప్రజలను కలుసుకునే కార్యక్రమం చేపట్టనున్నట్లు చెప్పారు. జిల్లా కోర్టులో న్యాయవాదులతోనూ సమావేశమై జిల్లా ఏర్పాటుతో వచ్చిన మార్పులు, అభివృద్ధి అంశాలపై చర్చించనున్నట్లు వెల్లడించారు.కార్యక్రమానికి హాజరైన పార్టీ కుటుంబ సభ్యులు, మహిళలు,నాయకులు, కార్యకర్తలు,అభిమానులు, మీడియా ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజలందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు...



## నాగార్జున స్టార్ కిడ్స్ విద్యాలయంలో
# ఘనంగా బతుకమ్మ సంబరాలు

**- పూల పండుగలో చిన్నారుల సందడి..**

**ఆటపాటలతో అలరించిన విద్యార్థులు**

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) అక్టోబర్ 10: కూకట్‌పల్లి మండల పరిధిలోని మాధవరం నగర్ కాలనీలోని శ్రీ నాగార్జున స్టార్ కిడ్స్ విద్యాలయ హైస్కూల్‌లో చైర్మన్ జే. కమలాకర్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ అనురాధ, ఉపాధ్యాయురాలు విద్యార్థులతో కలిసి రంగురంగుల పూలతో బతుకమ్మలను తయారు చేయించారు. అనంతరం బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటపాటలతో చిన్నారులు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ జే. కమలాకర్ మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలు, పండుగల విశిష్టత గురించి అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులోనూ అన్ని పండుగలను ఇదే విధంగా పాఠశాలలో నిర్వహిస్తూ చిన్నారులకు భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన కల్పిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు, పిల్లలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తర్నికల్ తండాలో ఎక్సైజ్ శాఖ
# సంయుక్త దాడులు

**- 1,100 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం 8 లీటర్ల**

**- నాటుసారా స్వాధీనం.. ఇద్దరు అరెస్ట్**

కల్వకుర్తి అక్టోబర్ 10 (విజన్ ఆంధ్ర): కల్వకుర్తి మండలం తర్నికల్ తండాలో అక్రమ నాటుసారా తయారీపై ఎక్సైజ్ శాఖ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో నాటుసారా తయారీకి సిద్ధంగా ఉంచిన 1,100 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి, 8 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి ఇద్దరిని అరెస్ట్ చేశారు.

మహబూబ్‌నగర్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు నిర్ణీత షెడ్యూల్ ప్రకారం ఈ దాడులు నిర్వహించారు. కల్వకుర్తి, నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్, హైదరాబాద్, జడ్చర్లకు చెందిన ఎక్సైజ్ బృందాలు సమన్వయంతో ఈ చర్యల్లో పాల్గొన్నాయి. ఈ దాడుల్లో నాగర్‌కర్నూల్ డీటీఎఫ్ సీఐ నాగార్జున రెడ్డి, ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ తిరుపతి రెడ్డి, ఎస్టీఎఫ్ సీఐ వెంకటేశ్వర్లు, కల్వకుర్తి ఎస్‌హెచ్‌ఓ కె. రవిచంద్ర రెడ్డి, ఎస్ఐ చాంద్‌బాషా, సిబ్బంది పాల్గొన్నారు. అక్రమ నాటుసారా తయారీ, నిల్వ, రవాణా, విక్రయాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ అధికారులు తెలిపారు.



# ఘనంగా సిద్దిపేట జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ కేడం లింగమూర్తి జన్మదిన వేడుకలు

**- కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానుల ఆనందోత్సవాల మధ్య అన్నదానం, కేక్ కటింగ్**

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర అక్టోబర్ 10: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టిపిసిసి కార్యవర్గ సభ్యులు కేడం లింగమూర్తి 63వ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు స్థానిక అక్కన్నపేట చౌరస్తాలో లింగమూర్తిచే భారీ కేక్ కట్ చేయించారు. అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ హుస్నాబాద్ సర్పంచ్ గా, సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుగా హుస్నాబాద్ నియోజకవర్గ ప్రాంతానికి, పట్టణానికి ఎనలేని సేవలు అందించారని అభివృద్ధికై కృషి చేశారన్నారు. ఆయురారోగ్యాలతో బాగుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘ చైర్ పర్సన్ దండి లక్ష్మి, వైస్ చైర్మన్ చిత్తారి పద్మ, మాజీ ఎంపీపీ ఆకుల వెంకన్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెన్నరాజు, కౌన్సిలర్లు పిల్లి తిరుపతి, బోలిశెట్టి రాజు, బత్తుల స్వరూప, బూరుగు లత, సావుల మంజుల, నాయకులు ఎండి హసన్, రాజిరెడ్డి, చిత్తారి రవీందర్, లావుడ్యా బిక్యా నాయక్, భూక్యా రమేష్ బూరుగు కృష్ణస్వామి, బత్తుల రవీందర్, ఇజ్జగిరి అనిల్, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు స్థానిక కౌన్సిలర్లు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మండలంలో ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు

**- పల్లెపల్లెలో పూల పండుగ సందడి..సంప్రదాయాలకు పట్టం**

నల్లబెల్లి, అక్టోబర్ 10(విజన్ ఆంధ్ర): తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ వేడుకలు నల్లబెల్లి మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలతో పల్లెలన్నీ పండుగ శోభను సంతరించుకున్నాయి. మహిళలు, యువతులు తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, సంప్రదాయ దుస్తులు ధరించి, బతుకమ్మల చుట్టూ చేరి ఆటపాటలతో సందడి చేశారు. తెలంగాణ జానపద గీతాలను ఆలపిస్తూ బతుకమ్మలను ఆడిపాడారు. పల్లెల్లోని వీధులు, ఆలయాల పరిసరాలు బతుకమ్మ పాటలతో మార్మోగాయి. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా వేడుకలను జరుపుకున్నారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ప్రేమకు, పూల వైభవానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను తరతరాలుగా కొనసాగిస్తున్నామని మహిళలు తెలిపారు. పండుగ ద్వారా ఐకమత్యం, సోదరభావం పెంపొందడంతో పాటు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు భావితరాలకు అందుతున్నాయని పేర్కొన్నారు. మండలంలోని గ్రామాల్లో ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు పండుగ వాతావరణాన్ని నింపాయి.



# బెల్ట్ షాపుల్లో రాత్రిపగలు మద్యం అమ్మకాలు జరుగుతున్న పట్టించుకోవడం లేదు

**- బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున్ రెడ్డి**

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర అక్టోబర్ 10: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలంలోని గ్రామాలలో రాత్రి పగలు అని తేడాలేకుండా ఇష్టం వచ్చినట్లుగా బెల్టు షాపులు నిర్వహిస్తూ మద్యం అమ్మకాలు జరుగుతుంటే ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున్ రెడ్డి ప్రశ్నించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బెల్ట్ షాప్ యజమానులు మద్యం దుకాణాలలో మద్యాన్ని తీసుకవెళ్లి అధిక ధరలకు అమ్మి ప్రజల సొమ్మును దోచుకుంటున్నారన్నారు. గ్రామాలలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నడుస్తున్న, గ్రామాలలో గొడవలు జరుగుతున్న స్థానిక ఎక్సైజ్ అధికారులకు కనపడటం లేదా, బెల్ట్ షాప్ లపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడానికి ఎందుకు వెనుక అడుగు వేయటంలో ఆంతర్యం ఏమిటని, ఎవరి ఒత్తిడి వలన చర్యలు ఆగుతున్నాయని ప్రశ్నించారు. మద్యం ఎప్పుడు పడితే అప్పుడు దొరుకుతుంది కానీ రైతులకు సరిపడే కరెంటు మాత్రం సరఫరా చేయడం లేదన్నారు. ప్రభుత్వం కేవలం ఆదాయం కోసం తాపత్రయ పడుతుంది కానీ ప్రజల ఆరోగ్యాన్ని మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. మద్యం దుకాణాలలో రాత్రిపగలు మద్యం తాగి అనేక మంది యువకులు వాహనాలు నడిపి యాక్సిడెంట్లలో చనిపోయారని వారి కుటుంబంలో విషాద పరిస్థితులు మిగులాయన్నారు. ఇప్పటికైనా ఎక్సైజ్ అధికారులు బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాలని కోరారు.





# బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

## -ముబారస్ పూర్, అహ్మద్‌నగర్‌లో కుటుంబ సభ్యులకు ఓదార్పు

దౌల్తాబాద్, అక్టోబర్ 10(విజన్ ఆంధ్ర): మండలంలోని ముబారస్పూర్, అహ్మద్‌నగర్ గ్రామాల్లో బాధిత కుటుంబాలను దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి పరామర్శించారు. ముబారస్పూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు బోటుక రామచంద్రం తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా, వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చారు. మృతికి గల కారణాలను తెలుసుకుని ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం అహ్మద్‌నగర్ గ్రామంలో ఉద్యమ నాయకురాలు హిమాంబి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. కష్టకాలంలో బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

# గజ్వేల్ లో మహాలయ అమావాస్య అన్నదాన కార్యక్రమం

గజ్వేల్, 10 అక్టోబర్ 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని అంగడిపేట్ ఆంజనేయస్వామి ఆలయం వద్ద పితృపక్షాలు, మహాలయ అమావాస్య సందర్భాన్ని పురస్కరించుకుని శనివారం అమావాస్య అన్నప్రసాద వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో బృహత్ అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి, కొమురవెల్లి ఆలయ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, డాక్టర్ లింగం, ఇటిక్యాల మాజీ సర్పంచ్ రావికటి చంద్రశేఖర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ “అన్నదానం అనేది అన్ని దానాల్లోకెల్లా అత్యంత శ్రేష్ఠమైన మహాదానం. ముఖ్యంగా పితృపక్షాల రోజుల్లో అన్నదానంతో పాటు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తే ఎంతో పుణ్యం లభిస్తుందని మన పురాణాలు చెబుతున్నాయి. ప్రతిరోజు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడంలో భాగస్వాములవుతున్న ప్రతి ఒక్కరికి ఆ దేవదేవతల పరిపూర్ణ అనుగ్రహం ఎల్లవేళలా ఉ



ంటుంది.” మహాలయ అమావాస్య పర్వదినం సందర్భంగా ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, విజయవంతం చేసిన దాతలకు, నిర్వాహకులకు, సమితి సభ్యులకు మరియు భక్తులకు వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు, లయన్స్ క్లబ్ సభ్యులు, వాసవి క్లబ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# కాలేశ్వరంలో ఎంగిలిపూల బతుకమ్మ పండుగ సంబరాలు..

మహాదేవపూర్ అక్టోబర్ 10 (విజన్ ఆంధ్ర) తెలంగాణ ఆడపడుచుల పండగ బతకమ్మ పండగ బతుకమ్మ పండుగ ప్రారంభం కావడంతో ఆడపడుచుల్లో వెలలేని సంతోషాలు ప్రారంభమయ్యాయి. నిన్నటి అమావాస్య రాత్రి నుండి ఎంగిలిపూల బతుకమ్మ పండుగ ప్రారంభం కావడంతో ఎక్కడ చూసినా మహిళలు బతుకమ్మ పాటలతో కోలాహలం గా ఆటపాటలతో నేటి ఆడపడుచులు వక్కేసి పువ్వేసి చందమామ అంటూ సంబరాలతో నృత్యం చేస్తూ మన తెలంగాణ సంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనంగా మహిళలు బతుకమ్మ పండుగ సంబరాలను కాలేశ్వరంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.

# ప్రజాస్వామ్యాన్ని, ఓటు హక్కును కాపాడుకోవాలి

## - సేవ్ డెమోక్రసీ పేరుతో నిర్మల్‌లో ఇండియా కూటమి నిరసన

నిర్మల్ : అక్టోబర్ 10 : విజన్ ఆంధ్ర : ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఖానాపూర్ ఎమ్మెల్యే, నిర్మల్ డీసీసీ అధ్యక్షుడు వెడ్మ బొజ్జు పటేల్ పిలుపునిచ్చారు. సేవ్ డెమోక్రసీ -- ప్రజాస్వామ్య పరిరక్షణ వారంలో భాగంగా శనివారం ఆయన ఆధ్వర్యంలో నిర్మల్‌లో ఇండియా కూటమి నిరసన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జు పటేల్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ తీరుపై విమర్శలు చేశారు. ఓటు హక్కును హరించడం, ఓటర్ల జాబితాలో అవకతవకలకు పాల్పడటం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన వ్యవస్థలే ప్రజల



విశ్వాసాన్ని కోల్పోయేలా వ్యవహరిస్తే దేశ ప్రజాస్వామ్యానికి ముప్పు ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యబద్ధంగా పనిచేస్తున్న రాజకీయ పార్టీలను బలహీనపరిచే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ చేపడుతున్న ఉద్యమాలపై లాఠీచార్జీలు చేయడం, కేసులు నమోదు చేయడం నిరసన తెలిపే హక్కును ప్రశ్నార్థకం చేస్తున్నాయని అన్నారు. ప్రజల గొంతుకను అణచివేయకుండా వారి హక్కులను గౌరవించాలని సూచించారు. రాజ్యాంగ విలువలను, ప్రజల ఓటు హక్కును కాపాడేందుకు ఇండియా కూటమి చేపడుతున్న ఉద్యమాలను మరింత బలోపేతం చేయాలని, ప్రజల్లో ప్రజాస్వామ్యంపై అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నిర్మల్ జిల్లా ఇన్‌చార్జి, తెలంగాణ ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, నిర్మల్ నియోజకవర్గ ఇన్‌చార్జి కూచాడి శ్రీహరి రావు, మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, లైబ్రరీ చైర్మన్ అర్జుమంద్ అలీ, నిర్మల్ మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్, మాజీ జెడ్పీటీసీ పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, జునైద్, సమర్, పలువురు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు, ఇండియా కూటమి నాయకులు పాల్గొన్నారు.

# కమల ప్రసన్ననగర్‌లో ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు

## తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా బతుకమ్మ వేడుకలు:

కూకట్పల్లి కూకట్పల్లి అక్టోబర్ 10 (విజన్ ఆంధ్ర) : కూకట్‌పల్లి: తెలంగా సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ సంబరాలు వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని కమల ప్రసన్న నగర్‌లో కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ పండుగలో తొలి రోజైన ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలను కాలనీవాసులు, ముఖ్యంగా మహిళలు, చిన్నారులు అత్యంత ఉత్సాహంగా జరుపుకున్నారు.

ఈ సందర్భంగా కాలనీలోని మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని వివిధ రకాల రంగురంగుల పూలతో సంప్రదాయబద్ధంగా బతుకమ్మలను అందంగా పేర్చారు. అనంతరం బతుకమ్మలను ఒకచోట ఏర్పాటు చేసి, వాటి చుట్టూ చేరి సంప్రదాయ బతుకమ్మ పాటలు ఆలపిస్తూ ఆటపాటలతో సందడి చేశారు. మహిళల కోలాటాలు, బతుకమ్మ పాటలతో కాలనీలో పండుగ సందడి



నెలకొంది. చిన్నారులు సైతం ఈ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొని అందరినీ ఆకట్టుకున్నారు.

తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ఐక్యతకు, ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను సంప్రదాయబద్ధంగా జరుపుకోవడం విశేషం. పూలను పూజిస్తూ ప్రకృతికి కృతజ్ఞతలు తెలిపే ఈ పండుగ తెలంగాణ ప్రజల జీవన విధానంలో ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. తరతరాలుగా కొనసాగుతున్న తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు పరిచయం చేయడంతో పాటు మహిళల మధ్య ఐక్యత, స్నేహభావాన్ని పెంపొందించేందుకు ఇటువంటి వేడుకలు దోహదపడతాయని కాలనీవాసులు పేర్కొన్నారు.

రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలు, మహిళలు ఆలపించిన సంప్రదాయ గీతాలు, చిన్నారుల సందడితో కమల ప్రసన్న నగర్‌లో పండుగ వాతావరణం నెలకొంది. మహిళలంతా ఒకచోట చేరి ఆనందోత్సాహాల మధ్య వేడుకల్లో పాల్గొనడంతో కాలనీలో ఎటుచూసినా పండుగ శోభ కనిపించింది.

ఈ కార్యక్రమంలో కాలనీలోని మహిళలు, చిన్నారులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలను విజయవంతం చేశారు.



# ఎస్ఐఆర్ ప్రక్రియను తక్షణమే రద్దు చేయాలి:

## ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్

ఆదిలాబాద్ అర్బన్, అక్టోబర్ 10 (విజన్ ఆంధ్ర): దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ పేరుతో ఓట్లను తొలగించే చర్యలను వ్యతిరేకిస్తూ, ఈ ప్రక్రియను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఆదిలాబాద్‌లోని కొమరం భీమ్ చౌరస్తా వద్ద నిరసన చేపట్టారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద చేపట్టిన నిరసనకు మద్దతుగా ఈ ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మేస్రం భాస్కర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును తొలగించే కుట్రలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు లభించేలా ఎన్నికల సంఘం పారదర్శకంగా వ్యవహరించాలని, లేదంటే తమ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నరేష్, యోగేష్, ప్రవీణ్, నవీన్, రాకేష్, విట్టల్, ప్రమోద్ పాల్గొన్నారు.

## ఈనెల 14 15 తేదీలలో రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి మంత్రి తుమ్మల. అచ్చంపేటకు రాక

అచ్చంపేట అక్టోబర్ 10 (విజన్ ఆంధ్ర ) రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నందుకు ఈనెల 14 15 తేదీలలో అచ్చంపేట కు రానున్నారు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ తో కలిసి మంత్రులు అచ్చంపేట నియోజకవర్గం లోని 14వ తేదీన ఉప ముఖ్యమంత్రి అమ్రాబాద్ మండలం మన్ననూరు గ్రామంలో 220/33 విద్యుత్తు సబ్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన పనులు చేపట్టడం జరుగుతుంది అదేవిధంగా విద్యుత్ శాఖ ఇతర శాఖ అధికారులతో ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క అచ్చంపేట ఎమ్మెల్యే తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు అదేవిధంగా ఈనెల 15వ తేదీన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎమ్మెల్యే తో కలిసి అచ్చంపేట మండలంలోని పులిజాల గ్రామంలో వ్యవసాయ గోదాం నిర్మాణానికి శంకుస్థాపన చేపట్టనున్నారు 11:30 గంటలకు అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ పరిధిలో అంతర్గత రోడ్లకు శంకుస్థాపన చేయనున్నారు అదేవిధంగా 12:30 గంటలకు అచ్చంపేట వ్యవసాయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నందుకు వ్యవసాయ శాఖ మంత్రి పాల్గొనున్నట్లు నిర్వాహకులు తెలిపారు ఈ కార్యక్రమాల్లో అధికారులు నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు



# ప్రజలకు వైద్యం చేసే మాకే హెల్త్ కార్డు లేదు

**- ప్రభుత్వం తీరుపై ఆవేదన వ్యక్తం చేసిన చీఎవీ ఉద్యోగులు - దేవరకద్ర ఎమ్మెల్యేకు వినతి**



తెలంగాణ స్టేట్ బ్యూరో, దేవరకద్ర, అక్టోబర్ 10 (విజన్ ఆంధ్ర): తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ చీఎవీ-జీఆజ నాయకులు దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. మహబూబ్ నగర్ జిల్లా చిన్న చింతకుంట మండలంలో డాక్టర్ అభినయ్ ఆధ్వర్యంలో చీఎవీ ఉద్యోగులు ఎమ్మెల్యేను కలిసి తమ గోడును వెళ్లబోసుకున్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పగలు రాత్రి తేడా లేకుండా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న తమకే కనీస సౌకర్యాలు లేకపోవడం బాధాకరమన్నారు. ప్రజల ఆరోగ్యం కోసం పనిచేసే డాక్టర్లకే హెల్త్ కార్డు లేకపోవడం, ఈఎస్ఐ, పీఎఫ్ వంటి ప్రాథమిక భద్రత లేకపోవడం చాలా దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. తమ కష్టాలు ఎవరికి చెప్పుకోవాలో తెలియడం లేదని, ఇన్నాళ్లుగా తమ సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వాపోయారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో సైతం ప్రాణాలకు తెగించి సేవలు అందించిన తమను ప్రభుత్వం ఇప్పటికైనా గుర్తించి, తమకు న్యాయం చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని వారు ఎమ్మెల్యేను కోరారు. తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజేష్, డాక్టర్ సాయికుమార్, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ చైతన్య, డీఈఓ ప్రవీణ్ కుమార్, డాక్టర్ రఘువీర్ తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ లో ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు

**తంగేడు గునుగు బంతి చామంతి వంటి తీరకప్పులతో ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు**

**ప్రధాన దేవాలయాల వద్ద అన్ని వార్డులలో పురపాలక సంఘ ఆధ్వర్యంలో ఏర్పాట్లు**



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర అక్టోబర్ 10 : తెలంగాణాలో రంగు రంగుల పూల పండుగ, తంగేడు గునుగు బంతి చామంతి వంటి తిరొక్క పూలనే ముందు రోజే కోసి తెచ్చి బతుకమ్మలు పేర్చి దేవుడిగా కొలిచి పూజిస్తూ ఎంగిలి పూల బతుకమ్మగా ఆడుతారు.ప్రకృతి పర్యావరణం కాపాడే బతుకమ్మ పండుగను అమ్మ లక్కల ఆడి పాడి ఆనందంగా జరుపుకునే బతుకమ్మ తొలి రోజు పెత్రమావాస్య ఎంగిలి పూల పండుగ నుండి రోజు పసుపు గౌరమ్మ పూలతో సద్దుల బతుకమ్మ దాకా జరిగే బతుకమ్మ పండుగ సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు ప్రధాన ఆలయాల వద్ద ఘనంగా జరుగుతాయి. ఈ సందర్భంగా 20 వార్డులలో స్థానిక కౌన్సిలర్ ఆధ్వర్యంలో ప్రధానంగా శివాజీ నగర్ లోని హనుమాన్ దేవాలయం, హనుమాన్ నగర్ లోని హనుమాన్ దేవాలయం వద్ద,సుభాష్ నగర్ లోని హన్మాండ్ల గుడి వద్ద,శివాలయం వద్ద, గాంధీ చౌరస్తా అరపల్లి చౌరస్తాలలో, మల్లెచెట్టు చౌరస్తా, రావుస్ కాలనీలో ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు పట్టణంలోని మహిళలు యువతులు, కోలాటాలు దాండియా తెలంగాణ జానపద ఆటపాటలతో ఆడి పాడి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గండి లక్ష్మి కమిషనర్ టి మల్లికార్జున్ గౌడ్ పాలకవర్గం ఆధ్వర్యంలో ఎంగిలి పూల బతుకమ్మకు ఏలాంటి ఇబ్బంది కలుగకుండా లైటింగ్, త్రాగునీరు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ బతుకమ్మ వేడుకలలో మున్సిపల్ చైర్ పర్సన్ దండి లక్ష్మి, వైస్ చైర్మన్ చిత్తారీ పద్మ, కౌన్సిలర్లు, పట్టణ మహిళలు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాన్షీరామ్ ఆశయాలను సాధిద్దాం

## - దళిత శక్తి ప్రోగ్రాం రాష్ట్ర కన్వీనర్ అగ్గిమల్ల గణేష్



ఆదిలాబాద్ అర్బన్, అక్టోబర్ 10 (విజన్ ఆంధ్ర): బహుజన రాజ్య నిర్మాత, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మాన్యశ్రీ కాన్షీరామ్ కలలుగన్న పేదల రాజ్యాన్ని నిర్మించాలని దళిత శక్తి ప్రోగ్రాం రాష్ట్ర కన్వీనర్ అగ్గిమల్ల గణేష్ మహారాజ్ పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలో దళిత శక్తి ప్రోగ్రాం ఉ మాదిగ జాగృతి సంఘం ఆధ్వర్యంలో కాన్షీరామ్ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అగ్గిమల్ల గణేష్ మాట్లాడుతూ.. ఉత్తరప్రదేశ్‌లో అట్టడుగు కులాలను చైతన్యం చేసి కాన్షీరామ్ పేదల రాజ్యాన్ని సాకారం చేశారని గుర్తుచేశారు. అదేవిధంగా తెలంగాణలోనూ గ్రామ గ్రామాన ఓటు చైతన్యం తీసుకొచ్చి పేదల రాజ్యాన్ని నిర్మించేందుకు సంకల్పించామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలు చైతన్యమై బహుజన రాజ్య నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు. మహనీయుల ఆశయాలు నెరవేరే వరకు ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జె3 సంకల్పాల రాష్ట్ర ఇన్‌చార్జి రామగిరి అశ్విని, మాదిగ జాగృతి సంఘం ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు అన్నెల అదెల్లు మహారాజ్, జిల్లా అధ్యక్షులు ఎల్మల నగేష్, నాయకులు పెంటపర్తి ఉషన్న, రాచర్ల నారాయణ, అగ్గిమల్ల గంగన్న, దర్శనాల అనిల్, అగ్గిమల్ల నవీన్ కుమార్, అన్నెల లక్ష్మణ్, వినయ్ కుమార్, సాయి కుమార్, ఉపారపు శ్రీనివాస్, మెరుగు శ్రీధర్, శివకుమార్, దర్శనాల అశోక్, రామిల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ముధోల్ లో రేపటి నుండి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

ముధోల్:10అక్టోబర్:విజన్ ఆంధ్ర :ఈనెల 12వ తేదీ నుండి మండల కేంద్రమైన ముధోల్ లోని జడ్పీహెచ్ఎస్ పాఠశా ల మైదానంలో టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు విష్ణు, అఫ్రోజ్ ఖాన్, మేరాజ్ ఖాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రథమ బహుమతి రూ.21వేలు, ద్వితీయ బహుమతి రూ.11వేల తోపాటు షీల్డ్ లను అందజేయనున్నట్లు పేర్కొన్నారు.ఆసక్తి గల క్రీడాకారులు రూ.1100 ఎంట్రీ ఫీజును చెల్లించి తమ జట్ల పేర్లను నమోదు చేసుకోవాలని అన్నారు. మరిన్ని వివరాలకు 9542634841,9704422402,9032130589 నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

## ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్

# రాజీనామా చేయాలి

### – పిడిఎస్యు జిల్లాధ్యక్షుడు సిడాం సాయికుమార్




ఆదిలాబాద్ అర్బన్, అక్టోబర్ 10 (విజన్ ఆంధ్ర): ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలోని జంతర్ మంతర్ ముట్టడికి వెళ్లిన విద్యార్థి సంఘాల నాయకులను అరెస్టు చేయడాన్ని పిడిఎస్యు ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు సిడాం సాయికుమార్ తీవ్రంగా ఖండించారు.
శనివారం ఆదిలాబాద్‌లోని పిడిఎస్యు సంఘ భవనంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే ప్రాథమిక హక్కును అణచివేయడం సరికాదన్నారు. అక్రమంగా అరెస్టు చేసిన విద్యార్థి నాయకులను వెంటనే బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల హక్కుల సాధన కోసం పిడిఎస్యు భవిష్యత్తులోనూ పోరాటాలు ఉధృతం చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్‌తో పాటు అరుణ్, ఉపేందర్, తుకారం, శ్యాంసుందర్, రాణి, ఉష, అనిత తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ

### - 14వ వార్డు కౌన్సిలర్ గుంటుకు లక్ష్మీ శ్రీనివాస్



గజ్వేల్, 10 అక్టోబర్ 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని గజ్వేల్ చారిత్రాత్మక పాండవుల చెరువు వద్ద తెలంగాణ సాంస్కృతిక ప్రతీక అయిన 'ఎంగిలి పూల బతుకమ్మ' వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో 14వ వార్డు కౌన్సిలర్ గుంటుకు లక్ష్మీ శ్రీనివాస్, స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుంటుకు లక్ష్మీ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ఆత్మగౌరవానికి, ఆడబిడ్డల సంతోషానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకోవడం మన సంస్కృతిని కాపాడుకోవడమేనని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పండుగలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు తగిన ప్రోత్సాహం అందిస్తోందని తెలిపారు. పాండవుల చెరువు వద్ద మహిళలంతా కలిసి బతుకమ్మలను పేర్చి, చుట్టూ తిరుగుతూ భక్తిశ్రద్ధలతో పాటలు పాడుతూ, కోలాటాలతో సందడి చేయడం ఎంతో ఆనందదాయకమని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సిరులతో కళకళలాడాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు.

## చెట్ల నర్సంపల్లి చౌరస్తాలో

# ఘోర రోడ్డు ప్రమాదం

### – లారీ ఢీకొని ఇద్దరు ద్విచక్ర వాహనదారులకు తీవ్ర గాయాలు క్షతగాత్రులను గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు



దౌల్తాబాద్,అక్టోబర్ 10(విజన్ ఆంధ్ర): మండల పరిధిలోని నర్సంపల్లి గ్రామ శివారులోని గజ్వేల్ హైవేపై శనివారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. నర్సంపల్లి చౌరస్తా సమీపంలో ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీకొట్టడంతో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనతో స్థానికులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. ఇందుప్రియల్ గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్నారు. ఈ క్రమంలో నర్సంపల్లి చౌరస్తా సమీపంలో రోడ్డు దాటుతుండగా వేగంగా వచ్చిన లారీ వారి వాహనాన్ని ఢీకొట్టింది. దీంతో ద్విచక్ర వాహనంపై ఉన్న ఇద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న అంబులెన్స్ సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని క్షతగాత్రులకు ప్రాథమిక సహాయం అందించిన అనంతరం గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాద సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని వివరాలు సేకరించారు. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేపట్టారు. చౌరస్తా వద్ద ప్రమాదాల నివారణకు చర్యలేవీ?
నర్సంపల్లి చౌరస్తా సమీపంలో హైవేపై వాహనాల రాకపోకలు అధికంగా ఉండటంతో ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. చౌరస్తా వద్ద వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు సూచిక బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు, ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. తరచూ ప్రమాదాలు చోటుచేసుకోకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# మార్గమధ్యంలో పంచరైన 108 అంబులెన్స్..

### - గర్భిణికి తప్పిన ఇబ్బందులు
### - ప్రసవం కోసం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా ఘటన
### - అప్రమత్తమైన పైలెట్.. జోగిపేట నుంచి మరో అంబులెన్స్ రప్పింపు



చౌటకూర్, అక్టోబర్ 10 (విజన్ ఆంధ్ర): - అత్యవసర సమయంలో గర్భిణిని ప్రసవం కోసం ఆసుపత్రికి తరలిస్తుండగా 108 అంబులెన్స్ మార్గమధ్యంలో పంచరైంది. దీంతో కొద్దిసేపు ఇబ్బంది ఎదురైంది. వెంటనే అప్రమత్తమైన అంబులెన్స్ పైలెట్ జోగిపేట నుంచి మరో 108 అంబులెన్స్‌ను రప్పించి గర్భిణిని సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.వివరాల్లోకి వెళ్తే.. శనివారం మధ్యాహ్నం పుల్కల్ నుంచి గర్భిణిని ప్రసవం కోసం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళు తుండగా, తాడ్దాన్‌పల్లి చౌరస్తా టోల్‌గేట్ సమీపంలో 108 అంబులెన్స్ టైరు పంచరైంది. దీంతో గర్భిణిని ఆసుపత్రికి తరలించే ప్రక్రియలో కొంత అంతరాయం ఏర్పడింది.పరిస్థితిని గమనించిన అంబులెన్స్ పైలెట్ వెంటనే స్పందించి జోగిపేట నుంచి మరో 108 అంబులెన్స్‌ను రప్పించారు. అనంతరం గర్భిణిని మరో అంబులెన్స్‌లోకి మార్చి సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అత్యవసర సమయాల్లో ప్రజలకు ప్రాణాధారంగా నిలిచే 108 అంబులెన్స్‌లను అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని, వాహనాల కండిషన్, టైర్ల స్థితిగతులను పరిశీలిస్తూ ప్రయాణ సమయంలో సాంకేతిక సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# శాంతియుత వాతావరణంలో నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలి

### – గజ్వేల్ సి.ఐ. రవికుమార్



గజ్వేల్, 10 అక్టోబర్ 2026 (విజన్ ఆంధ్ర) : దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు మరియు విజయదశమి పండుగలను ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో జరుపుకునేలా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపడుతున్నట్లు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ సి.ఐ. రవి కుమార్ తెలిపారు. ఉత్సవాల సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. గజ్వేల్ పట్టణ పరిధిలోని దుర్గామాత మండపాలు, ప్రముఖ దేవాలయాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించే ప్రాంతాలు, నిమజ్జన స్థలాలు మరియు రావణ దహనం జరిగే ప్రదేశాలలో అవసరమైన మేర పోలీసు సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు అధికంగా గుమిగూడే ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని, సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచి శాంతిభద్రతలను నిరంతరం పర్యవేక్షిస్తామని పేర్కొన్నారు. ఉత్సవ నిర్వాహకులు, ప్రజలు పోలీసు శాఖకు సహకరించి, శాంతిభద్రతల పరిరక్షణకు భాగస్వాములు కావాలని కోరారు. శాంతియుత వాతావరణంలో పండుగలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని ప్రజలకు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

# ట్రాన్స్‌ఫార్మర్ దొంగతనాల కేసుల్లో పరారీలో ఉన్న నిందితుడి అరెస్ట్

**- 54 కేసుల్లో ప్రమేయం.. 73 ట్రాన్స్‌ఫార్మర్ల చోరీలతో సంబంధం ఉన్నట్లు పోలీసుల వెల్లడి**

భిక్కనూర్ , అక్టోబర్ 10 ( విజన్ ఆంధ్ర) : కామారెడ్డి, మెదక్ జిల్లాల పరిధిలో ట్రాన్స్‌ఫార్మర్ దొంగతనాలకు సంబంధించిన కేసుల్లో పరారీలో ఉన్న నిందితుడిని భిక్కనూర్,పోలీసులు అరెస్టు చేశారు. మరో నేరానికి పాల్పడేందుకు ముందస్తుగా రెక్కీ నిర్వహిస్తున్న సమయంలో తక్ షంషేర్ సింగ్‌ను భిక్కనూర్ ఎస్‌హెచ్‌ఓ ఎస్. అనిల్ పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితుడు మొత్తం 54 ట్రాన్స్‌ఫార్మర్ దొంగతనాల కేసుల్లో తన ప్రమేయం ఉన్నట్లు విచారణలో వెల్లడించాడని పేర్కొన్నారు.

భిక్కనూర్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన క్రైమ్ నంబర్ 340/2026 కేసులో తక్ షంషేర్ సింగ్‌తో పాటు ఆరోపణలు ఎదుర్కొంటున్న బల్జీత్ సింగ్ చతుర్ సింగ్ తక్, రూప్ సింగ్ చతుర్ సింగ్ తక్, లఖన్ చతుర్ సింగ్ తక్‌లను పోలీసులు గతంలో అరెస్టు చేసి, సెప్టెంబర్ 11న కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. అయితే తక్ షంషేర్ సింగ్ అప్పటి నుంచి పరారీలో ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు.

- రెండు జిల్లాల్లో 54 కేసుల్లో ప్రమేయం?

పోలీసుల వివరాల ప్రకారం.. కామారెడ్డి జిల్లాలోని భిక్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 15, రాజంపేటలో 2, జుక్కల్‌లో 5, పెద్దకొడపగల్‌లో 1, బిచ్కుందలో 3, మద్నూర్‌లో 6, పిట్లంలో 3 ట్రాన్స్‌ఫార్మర్ దొంగతనాల కేసులు నమోదయ్యాయి.

అదేవిధంగా మెదక్ జిల్లాలోని చేగుంటలో 4, నర్సింగిలో 1, నిజాంపేటలో 2, శంకరంపేటలో 2, శివంపేటలో 2, తూప్రాన్‌లో 1, వెల్దుర్తిలో 4, రామాయంపేటలో 3 కేసులు నమోదైనట్లు పోలీసులు తెలిపారు. ఈ ప్రాంతాల్లో ట్రాన్స్‌ఫార్మర్ దొంగతనాలకు సంబంధించి నిందితుడి ప్రమేయంపై విచారణ కొనసాగుతోందని పేర్కొన్నారు. మొత్తం ట్రాన్స్ఫార్మర్లు 73 దొంగతనానికి గురైనట్లు ప్రెస్ నోట్‌లో వెల్లడించారు.

చోరీకి ఉపయోగించే సామగ్రి, ద్విచక్రవాహనం స్వాధీనం

నిందితుడి వద్ద నుంచి రెండు ఆక్సర్ బ్లేడ్లు, రెండు కటింగ్ ప్లేయర్లు, రెండు పానాలు, ఒక కట్టర్, ఒక సైకిల్ ట్యూబ్‌తో పాటు నంబర్ ప్లేట్ లేని ప్యాషన్ ప్రో ద్విచక్రవాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇతర పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన కేసులతో నిందితుడికి ఉన్న సంబంధాలపై ఆయా స్టేషన్ల అధికారులతో సమన్వయం చేసుకుంటూ తదుపరి విచారణ చేపడుతున్నారు.

ఎస్పీ ఆదేశాలతో ప్రత్యేక చర్యలు

కామారెడ్డి జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ ఆదేశాల మేరకు, డీఎస్పీ ఎస్. మధుసూదన్ పర్యవేక్షణలో ఈ ఆపరేషన్ నిర్వహించారు. భిక్నూర్ సీఐ జె. నరేష్, ఎస్‌హెచ్‌ఓ ఎస్. అనిల్ ఆధ్వర్యంలో క్రైమ్ పార్టీ సిబ్బంది ఏఎస్ఐ,వెంకట్ రావు, పోలీసు సిబ్బంది బాలకృష్ణ, శ్రీకాంత్, కిషన్ గౌడ్, శేఖర్ కలిసి నిర్వహించి నిందితుడిని పట్టుకున్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ దొంగతనాలు లేదా ఇతర అనుమానాస్పద కార్యకలాపాలు గుర్తించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అధికారులు ప్రజలను కోరారు.

# దుర్గామాత మండపాల నిర్వాహకులతో పీస్ కమిటీ సమావేశం

## శాంతియుతంగా ఉత్సవాలు నిర్వహించాలి: సీఐ,జగడం నరేష్

భిక్కనూర్, అక్టోబర్ 10 ( విజన్ ఆంధ్ర ) భిక్కనూర్ పోలీస్‌స్టేషన్‌లో దుర్గామాత మండపాల నిర్వాహకులు, కమిటీ సభ్యులతో సీఐ జగడం నరేష్, ఎస్ఐ ఎస్. అనిల్ ఆధ్వర్యంలో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల నిర్వాహకులు పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పోలీసుల సూచనలు పాటించాలని అధికారులు సూచించారు. ఉత్సవాల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని, డీజేలకు అనుమతి లేదని, నిబంధనలకు విరుద్ధంగా శబ్ద వ్యవస్థలను వినియోగించవద్దని స్పష్టం చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా మండపాల నిర్వాహకులు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.



# బాల్కొండ నియోజకవర్గంలో బతుకమ్మ సంబరాలు

బాల్కొండ (నిజామాబాదు జిల్లా) విజన్ ఆంధ్ర అక్టోబర్ 10:- నిజామాబాదు జిల్లా బాల్కొండ నియోజక వర్గంలోని అనేక గ్రామాల్లోని ఉన్నత పాఠశాలలు, జూనియర్ కళాశాలల విద్యార్థిని విద్యార్థులు అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాల్లో భాగంగ బతుకమ్మ సంబరాలు అత్యంత వైభ వంగా, ఉత్సాహ భరితవాతా వరణం లో నిర్వ హించారు.

బాల్కొండ లోని జిల్లా పరిషద్, శాశీభవి, నవీన్ విద్య నీకేతన్, శ్రీ వెంకటే శ్వర,మదర్ థెరిసా ఉన్నత పాఠశాల్లోని విద్యార్థిని విద్యార్థులతో బతుకమ్మ ఆడుతూ పూర వీధుల్లో ఊరేగించారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ వేడుకల్లో విద్యార్థినీ, విద్యార్థులు,ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, ఉత్సా హంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రకృతిలో సహజంగా లభించే గునుగు, తంగేడు, బంతి, చామంతి తదితర రంగు రంగుల పూలను సేకరించి, అందమైన బతుకమ్మలను రూపొందించారు.సంప్రదాయ దుస్తుల్లో ముస్తాబైన




విద్యార్థినులు బతుకమ్మల చుట్టూ తిరుగుతూ జానపద గీతాలు ఆలపిస్తూ, చప్పట్లతో ఆడిన ఆటపాటలు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి.

ఈ సందర్భంగా పాఠశాలాల కరెస్పాండెంట్స్ రామ లక్ష్మి సుబ్బారెడ్డి,మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ మహిళల ఆత్మగౌరవానికి, ప్రకృతి ఆరాధనకు, సాంస్కృ తిక వైభవానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఇటువంటి పండుగల నిర్వహణ ద్వారా విద్యార్థుల్లో మన సంస్కృతి, సంప్రదాయాల పట్ల గౌరవం పెంపొందించడంతో పాటు ప్రకృతి పరిరక్షణ, పర్యావరణ స్పృహ, సామాజిక ఐక్యత వంటి విలువలు అలవడ తాయని తెలిపారు.పూలతో ప్రకృతిని పూజించే బతుకమ్మ పండుగ విశిష్టతను విద్యార్థుల కు వివరించి, మన తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలియజేశారు.ఈ కార్యక్ర మంలో పాఠశాల సంబంధిత ప్రధానోపాధ్యా యులు శ్రీ.నర్సింహా రెడ్డి, సీనియర్ హైమద్ ఉపాధ్యాయినీ, ఉపాధ్యా యులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొని బతుకమ్మ సంబరాల ను విజయవంతం చేశారు. పాఠశాల ప్రాంగణ మంతా రంగురంగుల బతుకమ్మలు, జానపద గీతాలు, విద్యార్థుల ఆనందోత్సాహాలతో పండుగ శోభను సంతరించుకుంది.